



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 21 నవంబర్ 2025 పేజీలు 8


## బీసీల రిజర్వేషన్ రాష్ట్రంలో కాదు..

# ఢిల్లీలో జరగాల్సిన యుద్ధం

- బీసీ బిల్లు కోసం శక్తి ఉన్నంత వరకు కొట్లాడుతా, వదిలేది లేదు
- బీసీలకు చట్టసభల్లో రాజ్యాంగ పరమైన హక్కులు రావాలి
- బీసీలు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలి
- సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళతారు కానీ.. ప్రధానితో బిల్లు గురించి మాట్లాడటం లేదు
- విద్య, ఉద్యోగాల బిల్లు కోసం మాట్లాడాల్సిన అవసరం ఉంది
- బీజేపీ అధికారంలోకి వచ్చాక మెల్లగా రిజర్వేషన్లు తీసేస్తుంది
- బిల్లులు లేమో ప్రెసిడెంట్ దగ్గర, ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద
- పాస్ చేయించాల్సిన పార్టీలు కూడా మొన్న బందలో.. నవ్వాలో ఏడ్వాలో అర్థం కాని పరిస్థితి
- జిల్లాలో మొదటి రోజు జాగృతి జనం భాట చేవెళ్ల, షాద్‌నగర్, రాజేంద్రనగర్ శేరిలింగంపల్లిలో
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపడుతున్న రిలే దీక్షలకు సంఘీభావం
- జాగృతి జనం భాటలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 20): బీసీల రిజర్వేషన్ రాష్ట్రంలో కాదు.. ఢిల్లీలో జరగాల్సిన యుద్ధమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తొలి రోజు గురువారం ఆమె జిల్లాలోని చేవెళ్ల, షాద్‌నగర్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లిలో జాగృతి జనం భాట కార్యక్రమాన్ని నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో 42 శాతం రిజర్వేషన్లు కోసం చేపడుతున్న రిలే దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బీసీలకు బీసీలకు

మిగతా 2లో





## వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు....

- **భార్య, ఇద్దరు పిల్లల హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష,**
- **10,000 రూపాయల జరిమానా**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 20):** వికారాబాద్ జిల్లా కోర్టు గురువారం ఒక చారిత్రక తీర్పును వెలువరించింది. 2019 సంవత్సరంలో తన భార్యతో పాటు ఇద్దరు పిల్లలను అత్యంత కిరాతకంగా హత్య చేసిన కేసులో నిందితుడైన గురు ప్రవీణ్ కుమార్‌కు మరణశిక్ష (ఉరిశిక్ష), 10,000 రూపాయల జరిమానా (జరిమానా చెల్లించని పక్షంలో: అదనంగా 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాలి) విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి సంచలనాత్మక తీర్పు ఇవ్వడం జరిగింది. ఇట్టి వివరాలను జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి వెల్లడించారు. కేసు వివరాల్లోకి వెళితే....,

మిగతా 2లో

## అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

6లో




## వికారాబాద్ జిల్లా కేంద్రంలో టెట్ ఎగ్జామ్ సెంటర్ ఏర్పాటు చేయండి..

- **సీఎం, విద్యాశాఖ పిఎస్‌లకు లెటర్ రాసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 20):** జనవరి 3, 2026 నుండి జనవరి 31, 2026 వరకు జరిగే తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ ఎగ్జామ్ (TET)-2026 అభ్యర్థుల సౌకర్యార్థం వికారాబాద్ జిల్లా కేంద్రంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేకంగా లెటర్ రాశారు.

## అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యను అభ్యసించాలి

- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**
- **గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**




3లో

# బీసీల రిజర్వేషన్ రాష్ట్రంలో కాదు.. ఢిల్లీలో జరగాల్సిన యుద్ధం

**మొదటిపేజీ తరువాయి...**

చట్టసభల్లో రాజ్యాంగ పరమైన హక్కులు రావాలని, బీసీలు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలన్నారు. బీసీ బిల్లు కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళతారు కానీ.. ప్రధానితో ఒక్కసారి కూడా బిల్లు గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. విద్య, ఉద్యోగాల బిల్లు కోసం మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మెల్లగా రిజర్వేషన్లు తీసేస్తుందన్నారు. కాంగ్రెస్ తెచ్చిన బిల్లులు పాసై ప్రెసిడెంట్ దగ్గర ఉన్నాయి.. బిల్లులు లేమో ప్రెసిడెంట్ దగ్గర, ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద ఉందని, పాస్ చేయించాల్సిన పార్టీలు కూడా మొన్న బంద్‌లో నవ్వాలో ఏడ్వాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు.

**రాజ్యాధికారం సాధించడమే లక్ష్యం..**

షాబాద్ బీసీ రిజర్వేషన్ సాధన సమితిని చూస్తే ఆనందంగా ఉంది. 40రోజులుగా కుల, మతాలకు అతీతంగా ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ ఉద్యమాభి వందనాలు తెలిపారు. షాబాద్ ఉద్యమ స్ఫూర్తి చూస్తుంటే నాకు తెలంగాణ ఉద్యమం గుర్తుకు వస్తోందని, బీసీలకు రిజర్వేషన్లు, రాజ్యాధికారం సాధించటమంటే తెలంగాణ సాధించిన దానికకన్నా కష్టమని, అందుకని మనం బలంగా, స్ట్రాటజికల్ గా, ఓపిక, ధైర్యంతో పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. బీసీలలో ఐక్యత లేదని మనల్ని విడగొట్టేందుకు అంటుంటారు..కానీ బీసీలు అవసరమైన ప్రతిసారీ కూడా ఐక్యత చూపించారు. బీసీల్లో ఐక్యతకు సంబంధించి ఎలాంటి రందీ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రకులాల్లో పేదలు, పార్టీల్లోని నాయకులతో మనకు ఐక్యత కావాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక గవర్నమెంట్ కంపెనీలను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రిజర్వేషన్ల పద్దతే పోతోందన్నాని, అలాంటపుపడు కచ్చితంగా వారి రిజర్వేషన్ల కోసం బీసీలు మాట్లాడాల్సి ఉంటుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు పోతున్నపుపడు మనం మాట్లాడలేదు.. ఒకరికి అన్యాయం జరుగుతుంటే చూసుకుంటూ ఊరుకోవద్దని తెలిపారు.

**రాష్ట్రలో కాదు.. ఢిల్లీలో జరగాల్సిన యుద్ధం..**

బీసీల రిజర్వేషన్లు రాష్ట్రంలో కాదు. ఢిల్లీలో జరగాల్సిన యుద్ధమని, మనమంతా ఐక్యత సాధించి...ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. షాబాద్‌లో కనిపించినంత ఐక్యత నాకు బీసీ ఉద్యమ్యంలో ఎపుపడు కనిపించలేదు.. మేము జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి మేమే అందరినీ ఆహ్వానించాం...కానీ షాబాద్ వాళ్లు మాత్రం మమ్మల్నీ ఆహ్వానించినట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం చిరంజీవులు, విశారదన్ ఒక పక్క, మరో వైపు ఆర్ కృష్ణయ్య పోరాటం చేస్తున్నట్లు,బీసీల కోసం ఎన్ని సంఘాలు వస్తే అన్ని సంఘాలను మనం స్వాగతించాలని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మన వందలాది సంఘాలను ఏర్పాటు చేయటంతోనే ఒత్తిడి పెరిగిందని చెప్పారు. 2024 జనవరిలో మేము పూలే గారి విగ్రహం అసెంబ్లీలో పెట్టాలని డిమాండ్ చేశాం.. కానీ ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై విగ్రహం పెడతామని అంగీకరించింది. గతంలో ఉమ్మడి రాష్ట్రం ఉన్నపుపడు అంబేద్కర్ విగ్రహం అసెంబ్లీలో ఉండాలని నేను పోరాటం చేసి సాధించాను.. అదే విధంగా సాయిత్రి భాయ్ పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంంగా చేయాలని పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందని దీంతో ప్రభుత్వం మేము పిలుపునిచ్చిన ఒకరోజు ముందే ప్రకటించిందని తెలిపారు. మనం గట్టిగా అడిగితే గట్టిగా



కదులుతారు. మెల్లగా అడిగితే మెల్లగా కదులుతారని, అందుకే ఈ ప్రభుత్వాన్ని గట్టిగా అడగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ఉద్యమంలో మనం ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోవాలని తెలిపారు.

**విద్య, ఉద్యోగాల బిల్లు కోసం పోరాటం..**

విద్య, ఉద్యోగాలు, రాజకీయాల కోసం బిల్లులు పెట్టాలని కోరాం. విద్య, ఉద్యోగాల కోసం ఒకటి, రాజకీయాల కోసం ఇంకో బిల్లు పెట్టారు. ఇప్పుడు మనమనందరం రాజకీయానికి సంబంధించిన బిల్లు గురించే మాట్లాడుతున్నాం. విద్య, ఉద్యోగాల బిల్లు కోసం కూడా మాట్లాడాల్సిన అవసరం ఉంది. విద్యార్థులను ఏకం చేసి బిల్లుకోసం పోరాటం చేసే దిశగా మనమందర ముందుకు రావాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మనం అధికారంలో ఉన్న వారిపై వారిపై కొట్లాడం కానీ బీసీ బిల్లు విషయంలో అధికారంలో ఉన్న వారే ఆందోళనలో పాల్గొన్నారని తెలిపారు. ఆర్. కృష్ణయ్య, చిరంజీవులు చేసే పోరాటంలో మనం పాల్గొందామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లు సాధించుకునేంత వరకు వదలొద్దన్నారు.

**పట్టు వదిలేదే లేదు..**

నేను బతుకమ్మ ఎత్తుకున్న, బోనాలు ఎత్తుకున్న సరే బీసీ బిల్లుపై పట్టు వదలేదే లేదన్నారు.బీసీ బిల్లు విషయంలో కూడా నా శక్తి ఉన్నంత వరకు కొట్లాడుతా. వదిలేదే లేదు. బీసీ బిల్లు కోసం ఢిల్లీకి పోయినపుపడు షాబాద్ వాళ్లు అందరూ రావాలి. అసలు కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు అని ఎందుకు మాట్లాడింది..మనం 42 శాతం కన్నా ఎక్కువ ఉన్నాం. అసలు ఆ ఫార్ములా ఎలా వచ్చింది? ముందు 42 శాతమైనా సరే అన్న ఉద్దేశంతో మనం ఒప్పుకుందామన్నారు. పార్టీలు రిజర్వేషన్లు ఇవ్వకపోతే వేరే కులాల నుంచి పోటీ చేసే వారిని ఓడిద్దామన్న నిర్ణయం తీసుకున్నారు. ఎక్కువ మంది బీసీలు పోటీలో నిలబడాలని అంటున్నారు. అది మంచి నిర్ణయమే. కానీ వేరే వాళ్లను ఓడించటం కన్నా మనం గెలవాలని పోటీ చేయాలన్నారు. ఎక్కువ మంది బీసీలు పోటీ చేయటం కన్నా ఒక్కరినే నిలబెట్టి గెలిపించుకోవాలని సూచించారు. కచ్చితంగా మనమంతా ఐక్యంగా, బలంగా పనిచేస్తే బీసీ రిజర్వేషన్లు సాధించుకోచ్చని తెలిపారు. షాబాద్ నుంచి మంచి స్ఫూర్తితో నేను వెళతున్నానని తెలిపారు.

**జాగృతి ఇంకా పార్టీగా మారలేదు..**

జాగృతి ఇంకా పార్టీగా మారలేదు.. పార్టీగా లేకపోయినా నా కమిట్ మెంట్ కొనసాగుతుందని తెలిపారు. నాలుగేళ్ల క్రితం మహిళ బిల్లు కోసం ఢిల్లీలో పోరాటం చేసినప్పుడే... బీసీ ల కోసం పోరాటం చేస్తానని చెప్పిట్లు గుర్తు చేశారు. అప్పుడ తాను బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నానని, అప్పుడు ఆ పార్టీలో తాను లేదని తెలిపారు. బీఆర్ఎస్‌లో లేకపోయినా సరే నా కమిట్ మెంట్ మాత్రం అలాగే ఉందిని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అనేది మొదటి స్టెప్ మాత్రమే, బీసీలకు చట్టసభల్లో రాజ్యాంగ పరమైన హక్కులు రావాలి. బీసీలు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలన్నారు.

**పట్టాలు వచ్చేంత వరకు జాగృతి పోరాటం..**

రాజేంద్రనగర్ నియోజకవర్గం కవిత పర్యటించారు. జలాల్ బాబా నగర్, భూపాల్ నగర్ బస్తీ వాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఇంటి స్థలాలకు పట్టాలు, సహా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జనంబాట లో భాగంగా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలువ వచ్చిన పరిష్కారం కాని సమస్యలు ఉన్న చోటికి వెళుతున్నట్లులిపారు. సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారించేలా సర్కార్‌పై ఒత్తిడి తెస్తామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అత్తాపూర్, భూపాల్‌నగర్‌లో ఉన్నాం.. ఇక్కడ 45 ఏళ్లుగా 25 వేల కుటుంబాల వాళ్లు ఇళ్లు కట్టుకుని ఉంటున్నట్లు తెలిపారు. అనేక పార్టీలు అధికారంలోకి వచ్చాక పట్టాలిస్తామని చెప్పాయి కానీ.. ఆ పని మాత్రం జరగేలేదని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అన్ని పార్టీల వాళ్లు కూడా సమస్య పరిష్కారం కావాలని అంటున్నారు...ఆ పార్టీ, ఈ పార్టీ అని కాదు. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పని మాత్రం జరగడలేదని తెలిపారు. ఇప్పుడున్న ల్యాండ్ కు డబుల్ ల్యాండ్ ను ఫారెస్ట్ డిపార్టు మెంట్ కు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. అప్పుడు మాత్రమే ఇక్కడి వాసులకు పట్టాలు మంజూరయ్యే అవకాశం ఉందని, ఆ పని వెంటనే చేట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రజల సమస్య తీరాలంటే ఎవరో ఒకరు చొరవ తీసుకోవాలన్నారు. జాగృతి ఆ పని చేస్తోందని, ఇక్కడి ప్రజలందరికీ పట్టాలు వచ్చేంత వరకు పోరాటం చేయనున్నట్లు, అందుకు కచ్చితంగా రాజ్యాంగ పరమైన హక్కు మనకు రావాలన్నారు. తెలంగాణ ఉద్యమం మనకు గట్టి, మొండి పట్టు పట్టాలని నేర్పిందన్నారు. ఆ మొండి పట్టుతో చేసే పోరాటంలో జాగృతి అందరికీ అండగా ఉంటుందన్నారు.

**రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు..**

రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని, అందులో నంబర్ వన్ బాధితురాలిని తానేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గురువారం ఆమె మియాపూర్– పీఏ నగర్‌లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బీజేపీ వాళ్లకు వాళ్ల మీద వీళ్ల మీద కేసులు పెట్టటం తపప ఇంకో పని లేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన హామీలు నెరవేర్చటం లేదదని ఆరోపించారు. ప్రజలకు మొఖం చూపించలేక ప్రతిపక్ష నాయకుల మీద కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీటన్నింటిని ప్రజలు గమనినిస్తున్నారని చట్టం, న్యాయం మీద నాకు నమ్మకం ఉందని తెలిపారు. బీజేపీ వాళ్లకు వాళ్ల మీద వీళ్ల మీద కేసులు పెట్టటం తపప ఇంకో పని లేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన హామీలు నెరవేర్చటం లేదని, ప్రజలకు మొఖం చూపించలేక ప్రతిపక్ష నాయకుల మీద కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వీటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం దేశంలోనే రిచ్ నియోజకవర్గం అంటారు.. పెద్ద పెద్ద బంగ్లాలు, విల్లాలు, కంపెనీలు, ధనవంతులు ఇక్కడ ఉన్నారు.... అదే సమయంలో దీపం కిందనే నీడ ఉన్నట్లు ఇక్కడ పేదలు, పేద బస్తీలు ఉన్నాయని తెలిపారు. వారిని పట్టించుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదని విమర్శించారు.

**కాంగ్రెస్‌వి అమలు కానీ హామీలు..**

ఫ్రీ కరెంట్, గ్యాస్, మహిళలకు రూ. 2,500, ఆరు గ్యారంటీలు అని హామీ ఇచ్చారు కానీ వాటిని పట్టించుకోవడం లేదని, అమలు చేయడం లేదని ఆరోపించారు. కనీసం ఈ బస్తీలో రోడ్లు, నీళ్లు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిస్థితి పైన పటారం, లోన లోటారం అన్న చందంగా ఉందన్నారు. ఇక్కడి స్మశానం నుంచి పాములు ఇళ్లల్లోకి వస్తున్న పరిస్థితి ఉందన్నారు. చెత్త తీసుకెళ్లటానికి కూడా డబ్బులు అడగే పరిస్థితి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఇక్కడి సమస్యలను పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. బస్తీ వాసులకు జాగృతి అండగా ఉంటుందని, వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పనిచేస్తామని చెప్పారు.

**కొత్త భవనంలోకి ఆసుపత్రిని వెంటనే షిఫ్ట్ చేయాలి..**

జాగృతి జనం భాట పర్యటనలో భాగంగా కవిత షాద్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రి పాత భవనంలో పెచ్చులు ఊడిపోతున్నాయని, వర్షం వస్తే అంతట ఉరుస్తుందన్నారు. 28 మంది స్టాఫ్ నర్సులు ఉండాల్సిన చోట 12 మంది మాత్రమే ఉన్నారని, గైనకాలజిస్టు డాక్టర్లు ఆరుగురు మాత్రమే ఉన్నట్లు తెలిపారు. అరకొర వసతులు, తక్కువ స్టాఫ్‌తో సేవలు అందిస్తున్న సిబ్బందిని అభినందించారు. వైద్య సిబ్బందిపై ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు పేదవాళ్లే నని, వాళ్లతో ప్రేమతో మెలగాలని తెలిపారు. శానిటేషన్, కేర్‌టేకర్స్‌కు మూడునెలలకు ఒకసారి జీతాలు ఇస్తున్నట్లు, ఆసుపత్రికి డెవలప్‌మెంట్ పండ్ కూడా రావడం లేదన్నారు. ఆరోగ్యశ్రీ ఆపరేషన్ల ద్వారా వచ్చిన డబ్బులనే డాక్టర్లు రొటేట్ చేసుకుంటున్నట్లు తెలిపారు. స్టాఫ్ నర్సుల సంఖ్య పెంచాలని, గత ప్రభుత్వం ఇచ్చిన నెలకు వేయి రూపాయలు, కేసీఆర్ కిట్లు ఇవ్వడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

**పిడికిలి బిగించి కొట్లాడుదాం..**

జాగృతి జనం భాట పర్యటనలో భాగంగా కవిత గురువారం రాత్రి మహేశ్వరం మండలం తొమ్మిది రేకుల గ్రామంలో పర్యటించారు. ట్రిపుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. 200 మంది చిన్న సన్నకారు రైతులు రోడ్డు కోసం భూములు కోల్పోవడం బాధకరమన్నారు. రోడ్డు కోసం పేదోళ్ల భూమి పోతుంది.. పెద్దవాళ్ల భూమి కాపాడినట్లు విమర్శించారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు ఎవరికోసం వేస్తున్నారని ప్రశ్నించారు. భూమి పోయే రైతుకు లాభం జరాగాలి కానీ.. అలా జరగడం లేదన్నారు. రోడ్డు నిర్మాణం కోసం మూడోసారి అలైన్‌మెంట్ మార్చి తొమ్మిదిఏకులకు తీసుకువచ్చారని ఆరోపించారు. ఈ రోడ్డుపై ఏదో కుట్ర జరుగుతందన్నారు. రోడ్డుకోసం మళ్లీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం కేంద్ర మంత్రి నితిన్ గట్కారిని కలుద్దామన్నారు. చాలా బాధగా ఉందని, అవతలి వాళ్లు ఎంత పెద్దోళ్లు కానీ.. వారిని ఎదురొడ్డి కొట్లాడుదామన్నారు. మంత్రితో పాటు మోదీ వద్దకు వెళ్లిమస్యను వివరిద్దామని చెప్పారు. ఈమస్య బీజేపీతోని తేల్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిడికిలి బిగించి కొట్లాడాలని, భయపడొద్దు.. బాధపడొద్దని, అన్యాయంగా భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు..

**మొదటిపేజీ తరువాయి...**

శేరిలింగంపల్లికి చెందిన గురు ప్రవీణ్ కుమార్, చాందినిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే, చాందినికి అంతకుముందే వివాహం జరిగి ఆయాన్ బాబు అనే కుమారుడు ఉన్నాడు. అయినప్పటికీ, తమ బిడ్డేనని అంగీకరించి ఈ దంపతులు వికారాబాద్‌కు మకాం మార్చారు. వారికి ఏంజెల్ అనే పాప కూడా జన్మించింది. అయితే, భార్య చాందిని మొబైల్ ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతోందనే అనుమానం గురు ప్రవీణ్ కుమార్‌కు బలంగా ఉండేది.ఇట్టి విషయంలో చాలా సార్లు గొడవలు జరిగినాయి. అయినాను మారకపోవడం తో భార్య పైన అనుమానం పెంచుకొని ఈ అనుమానంతో ఎలాగైనా భార్యను చంపాలనే ఉద్దేశం తో 04.08.2019 రోజు రాత్రి పిల్లలు నిద్రించిన తర్వాత కోపంతో తన భార్య చాందినిని ఇనుప రాడ్డుతో కొట్టి చంపాడు. అనంతరం, ఆయనే ఇద్దరు పిల్లలైన ఆయాన్ (బాబు) ను రాడ్డు తో కొట్టి, ఏంజెల్(పాప)ను గొంతు పిసికి దారుణంగా హత్య చేశాడు.ముగ్గురిని హత్య చేసిన తర్వాత నిందితుడు గురు ప్రవీణ్ కుమార్ తను రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని రైలు పట్టాలవైపు వెళుతున్నాడు. మార్గమధ్యలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ కనిపించగా, తాను చేసిన నేరాన్ని చెప్పి వెళ్దామని స్టేషన్‌కు వచ్చాడు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకొని, నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించిన తర్వాత మొదటి ఐఓ అప్పటి టౌన్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్ రావు తక్షణమే క్రైమ్ నెంబర్ 247/2019, సెక్షన్ 302 ఐపీసీ క్రింద కేసు నమోదు చేశారు. అనంతరం 2వ ఐఓ అప్పటి వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ పి. సీతారాం , 3వ ఐఓ అప్పటి వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ ఏ. సంజీవ రావు కేసును పటిష్టంగా, లోపాలు లేకుండా దర్యాప్తు పూర్తి చేశారు. దర్యాప్తు పత్రాలు, సాక్ష్యాలను కోర్టులో సమర్పించగా, వాదోపవాదాలు విన్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %ఽ% సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి నేరం యొక్క తీవ్రతను పరిగణనలోకి తీసుకొని నిందితుడు ప్రవీణ్ కుమార్‌కు ఉరిశిక్ష మరియు10,000 రూపాయల జరిమానా (జరిమానా చెల్లించని పక్షంలో: అదనంగా 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాలి) విధిస్తూ ఈరోజు చారిత్రక తీర్పును ప్రకటించారు.ఈ కేసులో నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) పి. సుధాకర్ రెడ్డిని, ఐఓలు: అప్పటి ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్ రావు, అప్పటి డీఎస్పీలు పి. సీతారాం, ఏ. సంజీవ రావు, ప్రస్తుత అధికారులు అయిన వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్,బ్రీఫింగ్ ఆఫీసర్ గిరన్న, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎల్. నరేందర్, లైసానింగ్ ఆఫీసర్ యస్. శ్రీనివాస్ (ఎస్ఐ), ) ఇ. చంద్ర శేఖర్ (ఏఎస్ఐ) జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యను అభ్యసించాలి...

**● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ● గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 20): ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం అంతర్జాతీయ బాలల హక్కుల, జాతీయ గ్రంథాలయ దినోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థలో సమావేశ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... మహనీయుల మార్గంలో వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొలంబియా యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రంలో పట్టభద్రులయ్యారని, భారత ప్రజలకు మంచి రాజ్యాంగాన్ని రూపొందించారని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు వివిధ భాషల పట్ల పట్టును సాధించుకోవడం వల్ల కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడానికి వీలవుతుందని తెలిపారు. చదువుతోపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరు చిన్నప్పటినుండే ప్రతి ఒక్కరూ కొత్త కొత్త విషయాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తు తీసుకువస్తుందని, మన తల్లిదండ్రులకు కూడా గౌరవాన్ని పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ మెదలుకోవాలని తెలిపారు. చదువే ఒక ఆయుధంగా మలుచుకొని జీవితాన్ని గొప్పగా తీర్చి దిద్దుకోవాలని ఆయన సూచించారు. భాష ద్వారానే మన భావాన్ని తెలుపవచ్చుని, అందుకే ప్రతి భాష మీద పట్టు సాధించుకోవాలని సూచించారు. మా పెద్దల ద్వారానే నేను కూడా గ్రంథాలయాలకు వెళ్ళే అలవాటును నేర్చుకున్నానని, ప్రతి ఒక్కరు కూడా గ్రంథాలయాలకు వెళ్ళే అలవాటు చేసుకోవాలని సూచించారు.గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ....



ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, అదేవిధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా గ్రంథాలయంలో సౌకర్యాలు కల్పించామన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తోడ్పాటు ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బాలల హక్కులపై ప్రతిజ్ఞ డి డబ్ల్యూ ఓ కృష్ణవేణి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వ్యాసరచన, రంగోలి, మెహందీ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, డిపిఆర్ఓ చెన్నమ్మ, గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహలు అరికట్టడానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**● అంగన్‌వాడీ సుప్రవైజర్ సునిత**
**● పెద్దేముల్‌లో బాల్య వివాహలపై కళాజాత ప్రదర్శన**



పెద్దేముల్‌లో బాల్య వివాహలపై కళాజాత నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 20):

బాల్య వివాహలు అరికట్టడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పెద్దేముల్ అంగన్‌వాడీ సుప్రవైజర్ సునిత అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ అధ్వర్యంలో బాల్య వివాహలు అరికట్టడానికి కళాజాత ప్రదర్శన నిర్వమించారు. బాల్య వివాహలు నిర్మూలిద్దాం, బాల బాలికల జీవితాన్ని ఆనందంగా



కళా ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ అధికారులు

కొనసాగిద్దాం, చెయ్యి చెయ్యి కలుపుదాం, బాల్య వివహాలు అరికట్టుదాం అనే నినాదంపై కళా ప్రదర్శన కళాకారుడు ఎం. చిరంజీవి కళాకారులచే ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుప్రవైజర్ సునిత మాట్లాడుతూ గ్రామాలల్లో బాల్య వివాహలు ఎవరు జరిపిన వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహలు చేసిన, వారికి సహకరించిన ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయలు లక్ష్మి, విజయలక్ష్మి, రేణుక, కమలబాయితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో సేవల నాణ్యతపై కేంద్ర బృందం ఆరా..!

**● చిన్నపిల్లల ముందస్తు విద్య**
**● ఐసీడీఎస్ సేవలపై కేంద్ర అధికారుల సంతృప్తి**

**షామీర్పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 20):**

కేంద్ర ప్రభుత్వ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖకు చెందిన ఉన్నతాధికారుల బృందం గురువారం మేడ్చల్ జిల్లాలో అంగన్వాడీ సేవల అమలు పరిస్థితిని గురువారం పరిశీలించింది. డైరెక్టర్ దయా శంకర్, అండర్ సెక్రటరీ జానకి విశ్వనాథన్, పార్లమెంటరీ కమిటీ సభ్యులు, రీసెర్చ్ అధికారులు ఈ అధికారిక పర్యటనలో పాల్గొన్నారు.

ఈ బృందం షామీర్పేట మండలంలోని ఉప్పర్‌పల్లి అంగన్వాడీ కేంద్రంను సందర్శించి పలు అంశాలను సమీక్షించింది. అంగన్వాడీలో అమలవుతున్న ఈసీఈ ( చిన్నపిల్లల ముందస్తు విద్య) స్థితి, లబ్ధిదారులతో చర్చ, పిల్లల బయట ఆటపరికరాల అందుబాటు%–%వినియోగం, ఆహార పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణను వివరంగా పరిశీలించారు. పిల్లలు, గర్భిణీలు, తల్లిపాలు ఇస్తున్న మహిళలతో కూడా మాట్లాడి ఐసీడీఎస్ సేవల నాణ్యతను అంచనా



వేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా సంక్షేమ అధికారిణి శారద పాల్గొన్నారు. తరువాత కేంద్ర బృందం సఖీ వన్ స్టాప్ సెంటర్ (ఓఎస్సీ), అల్వాల్ ను సందర్శించింది. బాధిత మహిళలకు అందుతున్న సేవలు, సదుపాయాలు, సహాయక వ్యవస్థల అమలుపై సమగ్రంగా ఆరా తీసిన బృందం, అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసింది.

# వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**● ఎమ్మార్వోకు వినతి పత్రం అందచేత**



తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న వీఆర్ఏలు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 20):

వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలంటు గురువారం పెద్దేముల్ మండల తహసీల్దార్‌కు మండల వీఆర్ఏలు వినతి పత్రం అందచేశారు. 2020 సంవత్సరంలో సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలుకు పేస్కేలు, వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది. ఆ హామీలను వెంటనే అమలు చేయాలని వీఆర్ఏలు రాష్ట్ర వ్యాప్తంగా 80 రోజుల పాటు ధీర్ఘకాలిన సమ్మె పోరాటం ఫలితంగా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి రెవెన్యూ అధికారుల సమక్ష్యంలో జేఏసీ నాయకులతో చర్చలు జరిగి జీఓ నెంబర్ 81, 85లను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20, 555 మంది వీఆర్ఏల్లో డిగ్రీ చదివిన వారికి జూనియర్ అసిస్టేంటులుగా, ఇంటర్ చదివిన వారికి రికార్డు అసిస్టేంటులుగా, పదిలోపు చదివిన వారికి ఆఫీస్ సభానెటర్‌గా రెవెన్యూ శాఖతో పాటు మున్సిఫల్, ఇరిగేషన్,మిషన్ భగీరథతో పాటు పలు శాఖల్లో వారిని సర్దు బాటు చేసింది. అదేవిదంగా వీఆర్ఓ స్థానంలో వారి వారసులకు కూడ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలంటు గురువారం పెద్దేముల్ మండలానికి చెందిన పలు గ్రామాల వీఆర్ఏలు జనార్ధన్,బంటు బాలయ్య,వెంకట్‌తో పాటు పలువురు ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్‌కు వినతి పత్రం అందచేశారు.

# పేకాట రాయుళ్లు అరెస్టు...

**● 19వేల రూపాయలు స్వాధీనం**
**● కేసు నమోదు చేసిన ఎస్ఐ వినోద్ రాథోడ్**



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 20) :-** కొంతమంది పేకాట రాయుళ్లు కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదండాపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పేకాట ఆడుతున్న 8 మందిని పట్టుకోవడంతోపాటు వారి దగ్గర 54 పేకాట ముక్కలతో పాటు 19 వేయిల 410 రూపాయలను స్వాధీనం చేసుకొని పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చెయ్యడం జరిగిందని కరణ్ కోట్ ఎస్సై వినోద్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో ప్రజలు వ్యసనాలకు బానిసలై కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దని పేర్కొన్నారు. కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా ఎవరైనా అనుమానితులు కనబడ్డ, పేకాట ఆడిన పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

**PUBLIC NOTICE**
**LOST PASSPORT**

I, Gillala Krishna Reddy, S/o Gillala Narsimha Reddy, state that my Passport No. R6876604, issued at Hyderabad, has been lost at my residence during house reconstruction.
Address: H.No. 4-127/1, Near Bus Stop, Cheeriyal, Keesara Mandal, Medchal-Malkajgiri District, Telangana - 501301.
If found,
please contact: 9505308185
- Gillala Krishna Reddy

**LOSS OF DOCUMENT**

I, KOTA RAAM BABU, S/o KOTA SAMUEL, R/o H.No.1-81/2, Keesara Village, Medchal-Malkajgiri District,Adhar No 8903 2575 3111, TS-50130, hereby inform that my Original Sale Deed (Doc No. 2073/06) was lost while travelling from Keesara to ECIL on my bike/bus/car.If any one found my document please inform to my address.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అన్నదాతలకు ఆసరా : బీజేపీ మండల ప్రధానకార్యదర్శి, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్

కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 20):ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్)పథకం దేశ వ్యాప్తంగా కోట్ల మంది రైతులకు ఆసరగా నిలుస్తుందని బీజేపీ మండల ప్రధానకార్యదర్శి, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ అన్నారు. ప్రధాని మోడి బుధవారం కోయంబత్తూరులో 21 విడత పీఎం కిసాన్ డబ్బులు 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి 22 వేల కోట్ల రూపాయలు నిధులు జమచేశారని ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ...ప్రధానమంత్రి నరేంద్రమోడి మాటతప్పని నాయకుడని కొనియాడారు. రైతు ఖాతాలో 2 వేలు జమజేయడం పట్ల దేశంలోని రైతాంగానికి ఆనందానికి అవధులు లేవని పేర్కొన్నారు. రైతులకు కొండంత అండగా ఉంటూ వారి ఆనందాన్ని రెట్టింపు చేయడం కోసం మోడి కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా నిధులను జమచేయాలన్నారు.రాష్ట్రంలో అతివృష్టితో రైతులు పంటల దిగుబడిలో నష్టపోయారని, సకాలంలో రైతు భరోసా అందిస్తే కష్టాల నుండి బయటపడుతారని పేర్కొన్నారు. యాసింగి 5 వందల బోనస్ వెంటనే చెల్లించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.



# అల్పాహారం అమలెప్పుడో..?

▶▶ పది విద్యార్థులకు ప్రారంభమైన ప్రత్యేక తరగతులు ▶▶ సాయంత్రం 4.15 నుంచి 5.15 వరకు నిర్వహణ ▶▶ దూర ప్రాంత విద్యార్థులకు తప్పని ఆకలి తిప్పలు




మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 20) : ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులకు ఆకలి తిప్పలు తప్పడం లేదు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత సాయంత్రం వారికి ఎలాంటి అల్పాహారం అందడం లేదు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న జిడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలకు ఇతర గ్రామాల నుంచి విద్యార్థులు వస్తున్నారు. ఉదయం కొందరు విద్యార్థులు తినకుండానే పాఠశాలలకు చేరుకుంటున్నారు. ప్రత్యేక తరగతులు ముగించుకొని ఇంటికి చేరుకునే వరకు సాయంత్రం ఆరు దాటుతుంది. మధ్యాహ్న భోజనం తర్వాత సుమారు 5 గంటల పాటు ఎలాంటి అల్పాహారం లేకుండానే ఉండాల్సి వస్తుంది. ఖాళీ కడుపుతో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారని పలువురు పేర్కొంటున్నారు.

★ మంచాల మండలంలో...

మండల వ్యాప్తంగా 10 జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలతో పాటు, ఒక కేజీబీవీ, మోడల్ పాఠశాల ఉన్నాయి.

★ దాతలు ముందుకు రావాలి..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం జనవరి నుంచి అల్పాహారం అందించే అవకాశం ఉంది. ఈసారి ముందుగానే ప్రత్యేక తరగతులు ప్రారంభం కావడంతో విద్యార్థుల కొరకు ఎవరైనా దాతలు ముందుకొచ్చి అల్పాహారం అందిస్తే విద్యార్థులకు చేయూతనిచ్చిన వారవుతారు.



### దూర ప్రాంతాల నుంచి వస్తున్నాం..

**పూజ, పదో తరగతి విద్యార్థిని**

పాఠశాలలో ప్రతి రోజు ఒక సబ్జెక్టుపై ప్రత్యేక క్లాసు తీసుకుంటున్నారు. ఉపాధ్యాయులు సందేహాలను నివృత్తి చేస్తున్నారు. పరీక్షలు నిర్వహించడం మార్కులకు అనుగుణంగా బోదిస్తూ, ప్రత్యేక శ్రద్ద చూపుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వస్తున్నాం. సాయంత్రం అల్పాహారం అందిస్తే బాగుంటుంది.

### చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నాం..

**సోహెబ్, పదో తరగతి విద్యార్థి**



పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు 5 గంటల సేపు ఉండాల్సి వస్తుంది. ఆకలితో చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నాం, అల్పాహారం అందించాలని కోరుతున్నాం.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

▶▶ బాలాపూర్ నివాసి సందీప్ కుమార్ కి సీఎం రిలీఫ్ చెక్కు అందజేత

▶▶ పారదర్శకంగా సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంఆన్‌లైన్ విధానంతో అవినీతికి తావులేకుండా సేవలు.. నేతల ప్రశంసలు



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 20): బాలాపూర్ నివాసి పటేల్ గూడెం సందీప్ కుమార్ కొంతకాలం అనారోగ్యానికి గురైన వైద్యం అక్కరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మాజీ మేయర్ దంపతులు అందజేత.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బాలాపూర్ నివాసి పటేల్ గూడం సందీప్ కుమార్ అనారోగ్యంతో చికిత్స పొందిన నేపథ్యంలో, ఆయనకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం ఆర్ ఎఫ్ఫ్ (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ పెద్ద భరోసా. చికిత్స కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం ఆన్‌లైన్ విధానంలో త్వరితగతిన సహాయం అందిస్తోందని అన్నారు. అవినీతికి తావులేకుండా పారదర్శకంగా నిధులు విడుదల చేసే వ్యవస్థను అమలు చేసినందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, నాయకులు గొరిగే శ్రీశైలం, నిరుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

### ఓటరు జాబితాలో సవరణకు మరోసారి అవకాశం ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 20) ఓటర్ లిస్టులో అభ్యంతరాలు, సవరణలకు ఎన్నికల కమిషన్ మరోసారి అవకాశం కల్పించిందని ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. గురువారం ఆమె ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా ను, గ్రామ కార్యదర్శులు గ్రామపంచాయతీ కార్యాలయాలలో నోటీసు బోర్డుల పై ప్రదర్శించి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ లిస్టులో అభ్యంతరాలు, సవరణలు ఉంటే నేడు పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు చేయాలని, దరఖాస్తులను 22 వ తేదీన డిపిఓ పరిష్కరిస్తారని ఆమె వివరించారు. 23 వ తేదీన ఫైనల్ ఓటర్ జాబితాను, పోలింగ్ స్టేషన్ల ను పబ్లిష్ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా విడుదల ..



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 20) : గ్రామ పంచాయతీ ఎన్నికల తుది ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను గురువారం ఎంపిడివో బాలశంకర్ విడుదల చేశారు. విడుదల చేసిన ఓటరు జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో నోటీస్ బోర్డుపై , అన్ని గ్రామపంచాయతీ కార్యాలయం నోటీస్ బోర్డులపై ప్రదర్శించబడుతుందన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే పంచాయతీ కార్యదర్శికి రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో ఉమారాణి, సూపరింటెండ్ అజీమ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

**సీఎం సహాయనిధి చెక్కును బాధితుడికి అందించిన జనార్ధన్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 20):ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉండాలని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్ అన్నారు. మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు గురువారం జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డుకు చెందిన సయ్యద్ అబ్బాస్ కి సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉండాలని అన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరిస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన వారికి తక్షణ సహాయం అందించే ప్రక్రియను ఒక ప్రణాళిక ప్రకారంగా అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలేమోని నాగేష్ ముదిరాజ్, సయ్యద్ పటేల్, గోపాల్ రెడ్డి, మల్లేష్, సయ్యద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డితో ఎడ్ల వాసుదేవా రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 20):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గురువారం హైదరాబాద్ కు విచ్చేసిన సందర్భంగా బేగంపేట్ ఎయిర్ పోర్ట్ లో జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎడ్ల వాసుదేవా రెడ్డి.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 20) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమగిరి నగర్ కాలనీలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను గురువారం పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్కు సూచించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా హిమగిరి నగర్ కాలనీ లోని రోడ్ నెంబర్ 3 లో రోడ్లు సరిగ్గా లేక తాము తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అంకం శ్రీనివాస్ సహకారంతో ఎట్టకేలకు రోడ్డు సమస్య పరిష్కారమైందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హిమగిరి నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం పరిమళించే



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 20) మానవత్వం చాటుకున్న పుప్పాలగూడ యువకులు. రోడ్లపై చలికి వణికి పోతున్న నిరాశ్రయులకు దుప్పట్లను ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహా కాల్ యువసేన ఆధ్వర్యంలో రోడ్లపై చలికి వణికి పోతున్న నిరాశ్రయులకు దుప్పట్లను ఆహార పదార్థాలను పంపిణీ చేశామని అన్నారు. గడ్డ కట్టే చలిలో అభాగ్యులు రోడ్లపై వణుకుతూ తమ కంటపడ్డారని. వారికి ఏదైనా చేయాలనే సంకల్పంతో దుప్పట్లు ఆహార పదార్థాలు మంచినీళ్ల డబ్బాలను అందించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, హర్ష, అక్షయ్ ,సంజయ్, మోక్షిత్ ,మౌనిత్ ,దిలీప్, గణేష్, మణికాంత్ ,మధు తదితరులు పాల్గొన్నారు.

# బాలల కోసం బాల సభని పరిశీలించి కలెక్టర్ ప్రతీక్ జైన్

**పూడూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 20):** పూడూర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పిల్లల కోసం ఒక రోజు – "Listening to Children"Day-BALA SABHA ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. గురువారము జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నిర్వహిస్తున్న బాలల కోసం బాల సభ కార్యక్రమాన్ని పరిశీలించి కలెక్టర్ మాట్లాడుతూ... అంతర్జాతీయ పిల్లల హక్కుల దినోత్సవం సందర్భముగా గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని, పిల్లలు అందరు వారి యొక్క హక్కులపై పూర్తి అవగాహనా కలిపించుకోవాలని, మీకేమైనా సమస్యలుంటే సంబంధిత అధికారులకు తెలియ జేయాలని అన్నారు. స్కూల్ యొక్క పరిసరాలను పరిశీలించి నాణ్యత కలిగిన బియ్యముతో మధ్యాహ్న బోజనము ఏర్పాటు చేయాలనీ, టైయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల సిద్యాది కరి సాయి రెడ్డి, ఎంపీ ఓ, సుందర్, మన్నెగూడ పంచాయతీ



కార్యదర్శి మాణిక్యం, పూడూర్ పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

# యాలాల పోలీస్ స్టేషన్ సందర్శించిన
# పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య

**యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 20)** పెండింగ్ కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో పాటుగా వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య సూచించారు.గురువారం ఎస్ఐ విఠల్ రెడ్డితో కలిసి యాలాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...నేర విచారణను మరింత సమర్థవంతంగా నిర్వహిం చేందుకు టెక్నాలజీని వినియోగించాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో నమోదు అయ్యే కేసుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో పొందుపరచాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రెగ్యులర్ గా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేయాలని ఓపెన్ డ్రింకింగ్ వంటి వాటిని నిర్మూలించాలని అన్నారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి ఆయా శాఖల సమన్వయంతో ప్రమాదాలను నియంత్రించాలని తెలిపారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నివారణతో పాటుగా ఇతర ప్రాంతాల నుంచి సరఫరా చేసే వారిపై నిఘా ఉంచాలన్నారు.యువత గంజాయి భారిన పడకుండా విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి



సూచించారు. గంజాయి,మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌కి లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.



పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేలా చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్ల వెంటనే ప్రారంభించాలి!

● రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలి !! ● వరి కొనుగోలు కేంద్రాలలో వెంటనే కొనుగోలు చేసే విధంగా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి ● రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, కేవీపీస్

**యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 20)** మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రల వద్ద రైతులతో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల్ మల్కయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బుగ్గప్పలు ఈ సందర్బంగా మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలు నిల్వ ఉంచడంతో రైతులు ఆరు మసాల పాటు కష్టపడి పంట పండించిన పంటను కోతల అనంతరం పంట అమ్మాడానికి వస్తే కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవరించడం సరైనది కాదు



అన్నారు.ఇప్పటికే గతంలోకురిసిన భారీ వర్షాల మూలంగా పంట దిగుబడి తక్కువ వచ్చి రైతు కష్టంకాలంలో ఉన్న రైతులను వరి కొనుగోలు చేయకుండా గత నెలరోజులుగా కొనుగోలు సెంటర్ల దగ్గర పడుగపులు కస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వం గత కొన్ని రోజుల క్రితం అట్టహాసంగా వరి కొనుగోలు సెంటర్ లను ప్రారంభించినప్పటి కొనుగోలు చేయడం మాత్రం చేయడం లేదు అన్నారు.ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు,స్థానిక శాసన సభ్యులు చొరవ తీసుకొని వరి కొనుగోళ్ల చేసే విదంగా వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిచో పెద్దఎత్తున రైతులతో కలిసి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అశోక్,సాయిలు, నర్సిములు, రత్నప్పశ్యాకప్ప, అయ్యప్ప,పకిరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 20):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వార్ల సంతోష్‌కుమార్ పంచాయతీ కార్యదర్శి సుభాన్‌తో కలిసి భూమి పూజ నిర్వహించారు. గురువారం కొడంగల్ మండల పరిధిలోని పాటిమీదిపల్లి గ్రామంలో లబ్ధిదారులు, స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని రూ.5లక్షల ఆర్థిక సహాయం పొందాలని కోరారు. పేదలకు సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కూలి మహిళకు పాముకాటు

● ప్రణాపాయ స్థితిలో మహిళ

**పెద్దెముల్, మేజర్ న్యూస్ (నవంబర్ 20):** కూలి పనులకు వ్యవసాయ పొలానికి వెళ్లిన మహిళలకు నాగుపాము కాటు వేసింది. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. మండలం ఘజీపూర్ గ్రామానికి చెందిన షకీలా బేగం గురువారం వ్యవసాయ పొలంలో కోరి పనులకు



వెళ్ళింది. మధ్యాహ్నం సమయంలో దాహం వేయడంతో నీళ్ల బాటిల్ తీసుకునేందుకు వరం వద్దకు వెళ్ళింది. గడ్డిలో దాగి ఉన్న నాగుపామున గమనించగా ఆమె నీళ్ల బాటిల్ తీసుకోవడానికి వెళ్ళింది. ఇంతలో నాగుపాము ఆమె చేతిపై కాటు వేసింది. తోటి కూలీలు గ్రామస్తులకు సమాచారం అందించి 108 లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. తాండూరు జిల్లా ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం ఆమెను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించారు. వైద్యుల సూచన మేరకు ఆమెను వికారాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్న 24 గంటలు గడిస్తే కానీ చెప్పలేమంటూ వైద్యులు సూచిస్తున్నారు.

# 24న కొడంగల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

## సీఎం పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 20):** ఈ నెల 24న సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు రానున్నారు. కొడంగల్ పట్టణ శివారులోని ఎన్కెపల్లి గేటు సమీపంలో రెండు ఎకరాల స్థలంలో అక్షయ పాత్ర ఫౌండేషన్ కిచెన్ షెడ్ భూమి పూజ కోసం స్థలం, మ్యాపును గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో స్థలానికి సంబంధించిన మ్యాపును పరిశీలించారు. అదే విధంగా హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్ భూమి పూజ ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. అనంతరం పోలెపల్లి ఎల్లమ్మ ఆలయంలో కలెక్టర్, ఎస్పీ, అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిచెన్ షెడ్డు భూమి పూజ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దుద్యాల్ మండలంలోని హకీంపేట్, పోలెపల్లి గ్రామాల శివారులో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాట్లను పరిశీలించనున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ శాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ రాంబాబు, అక్షయ పాత్ర ఫౌండేషన్ చైతన్య, శరత్ తదితరులు పాల్గొన్నారు.



# చెట్టును ఢీకొట్టిన టిప్పర్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 20)ః హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై టిప్పర్ బ్రేకులు ఫెయిలై చెట్టును ఢీకొట్టిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని ఖానాపూర్ స్టేజీ వద్ద రోడ్డు వెడల్పుల పనుల కోసం మట్టిని తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్ అతివేగంగా నడిపాడు. అదేసమయంలో ఎదురుగా కారు రావడంతో బ్రేక్ ఫెయిల్ కావడంతో డ్రైవర్ ఎడమవైపు టిప్పర్‌ను తిప్పగా అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. టిప్పర్ క్యాబిన్ పూర్తిగా నుజ్జునుజ్జుకావడంతో పెను ప్రమాదం తప్పింది. వద్దె శ్రీరాం స్వల్పగాయాలతో బయటపడ్డాడు.



# అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



ఎస్సీ, ఎస్టీల సమస్యలు వింటున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 20) : రంగారెడ్డి జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాయంత్రాంగానికి సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీసీపీలు సత్యనారాయణ, పూర్ణ చంద్రరావు, ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ, ఎస్సీ, ఎస్టీ, సంక్షేమశాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో ల్యాండ్, అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామీణాభివృద్ధి కమిటీలను ఉపేక్షించబోమన్నారు. అలాగి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. అధికారులు ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలను, వసతి గృహాలను తరచు తనిఖీలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యను అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వేదింపులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు..

ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలుఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలుపరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీలకు సంబంధించిన అన్ని రకాల కేసులను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, ప్రతి నెల రోజులకు ఒకసారి ఎస్సీ,ఎస్టీల సమస్యలపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.



బాధితురాలి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ భూ' సమస్యలపై ఆర్డీవోలతో ఎంక్వయిరీ చేయించి ఎస్సీ,ఎస్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుటామని తెలిపారు. ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు, వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సమీమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, డిఆర్వో సంగీత, డిసిపిలు సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, ఉదయ్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రామారావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరిదేవి, జడ్పీ సీవో కృష్ణారెడ్డి, ఆర్డీవోలుచంద్రకళ, వెంకట్‌రెడ్డి, సరిత, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు,కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## -ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 20)ః మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, షీటీమ్స్ ఎక్కడ పనిచేయడం లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. బేటి బచావో.... బేటి పడావో.... నినాదాలు ఇవ్వడానికే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. మహిళలపై ర్యాగింగ్ ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కన్వెన్షన్ కమిటీని 10మంది సభ్యులతో ఎన్నుకున్నారు. జిల్లా కో కన్వీనర్ అంబికా, కీర్తన, కమిటీ సభ్యులు అమ్ములు, అక్షిత, మానస, నందిని, నవమి, మౌనిక, ప్రియాలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష,కార్యదర్శులు ప్రణయ్, శంకర్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, తరంగ్, జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్‌కుమార్, సభ్యులు శ్రీనివాస్, చంద్, చరణ్‌గౌడ్, యశ్వంత్, విష్ణు, నవీన్, పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 20) ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి గ్రామం లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గురువారం నియోజకవర్గంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి వెళ్లే రహదారి పక్కన ప్రమోద భరితంగా ఉన్న ఊర బావి కి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. గ్రామం నుండి సుమారు 50 మంది విద్యార్థులు ఇతర ప్రాంతాలలో విద్యను అభ్యసిస్తున్నారని, వారితోపాటు ప్రజల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామం నుండి మాడుగుల రోడ్డు వరకు ఉన్న 1.5 కిలోమీటర్ల దూరం రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని కోరారు. ఈ సందర్భంగా సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు వివరించారు. అనంతరం గ్రామస్తులుఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు సాయి రెడ్డి, తిరుపతయ్య, జగన్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాసుపత్రిని వెంటనే ప్రారంభించాలి

## -ఎమ్మెల్యే నిర్లక్ష్యంతోనే 100పడకల ఆసుపత్రి ఆలస్యం : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 20)ః ఎమ్మెల్యే కాలె యాదయ్య 100 పడకల ఆసుపత్రి నిర్మాణంపై కాలయాపన వీడి వెంటనే పెద్దాసుపత్రిని ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం డిమాండ్ చేశారు. చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు రిలే దీక్షలు చేపట్టి ఎమ్మెల్యే డౌన్...డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం హాజరై మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో 100పడకల ఆసుపత్రులు ప్రారంభమయ్యాయని, చేవెళ్ల అసెంబ్లీలో రెండేళ్ల క్రితం వంద పడకల ఆసుపత్రి మంజూరై రూ.17కోట్ల50లక్షలు విడుదల అయ్యాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్ల వంద పడకల ఆసుపత్రికి పునాది రాయి కూడా వేయలేదని ధ్వజమెత్తారు. మంజూరై రెండేళ్లవుతున్న వంద పడకల ఆసుపత్రి ఎందుకు ప్రారంభించలేదో చేవెళ్ల ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే కమిషన్లపై, భూమిలావాదేవిలపై, సెటిల్‌మెంట్లపై ఉన్న శ్రద్ధ చేవెళ్ల ప్రజలపై ఉంటే చేవెళ్లలో ఎప్పుడో వంద పడకల ఆసుపత్రి పూర్తయ్యేదని ఎద్దేవా చేశారు. 15రోజుల్లో పనులు ప్రారంభించకుంటే అమరనిరాహార దీక్ష చేస్తామని, ఎమ్మెల్యేను చేవెళ్ల అసెంబ్లీలో ఎక్కడ తిరగనీవ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్,ప్రభాకర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి, నాయకులు శ్రీకాంత్, చంద్రక్రాంత్, వాసుదేవ్‌కన్నా, కరుణాకర్‌రెడ్డి, మిట్ట రంగారెడ్డి, పత్తి సత్యనారాయణ, వెంకటేష్, చీర శ్రీనివాస్, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, అత్తెల్లి శేఖర్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, కృష్ణమోహన్, క్రిష్ణగౌడ్ తదితరులు ఉన్నారు.

# నార్సింగి రోడ్లపై నిర్మాణ వ్యర్థాలను వేస్తే చర్యలు తప్పవు : శానిటేషన్ అధికారి లచ్చిరామ్



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 20) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని భవన నిర్మాణ యజమానులు నిర్మాణ వ్యర్థాలను మున్సిపాలిటీ పరిధిలోనీ రోడ్లపై వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించిన శానిటేషన్ అధికారి లచ్చిరామ్ . ఈ సందర్భంగా శానిటేషన్ అధికారి మాట్లాడుతూ.. . నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై నిర్మాణ వ్యర్థాలు వేస్తే చర్యలు తీసుకుంటున్నామన్నారు. గురువారం శ్రీను అనే వ్యక్తి రోడ్ల పైన నిర్మాణ వ్యర్థాలను వేస్తున్న సమయంలో పట్టుకొని 15వేల రూపాయల జరిమానా విధించామని వెల్లడించారు. నిర్మాణదారులందరూ నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేయకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు పాటించకుండా నిర్మాణ వ్యర్థాలను రోడ్ల పైన వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని బిల్డర్లు లారీ యజమానులు గమనించాలని పేర్కొన్నారు.

# బడంగ్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'బేటీ బచావో బేటీ పడావో'?పై అవగాహన

▶▶ బాల్యవివాహ నిర్మూలనపై విద్యార్థులకు విలువైన సందేశాలు ▶▶ క్విజ్ పోటీల్లో మెరిసిన విద్యార్థులకు బహుమతులు

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 20): బడంగ్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహల నిర్మూలనపై అవగాహన భేటీ బచావో.. బేటి పడావో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'బేటీ బచావో ? బేటీ పడావో' కార్యక్రమం సందర్భంగా బాల్య వివాహల నిర్మూలనపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్ల సూపర్వైజర్ (ఇన్‌చార్జి) జ్ఞానకుమారి ఆధ్వర్యంలో పలు అంగన్వాడి టీచర్లులతో నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నతపాఠశాల హెడ్మాస్టర్ వి. సుజాతతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులకు బాల్యవివాహల ప్రమాదాలు, వాటి నుంచి సమాజానికి కలిగే దుష్పరిణామాలపై వివరించారు. సమాజ అభివృద్ధికి బాలికల విద్య ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టం చేశారు.కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు హెడ్మాస్టర్ వి. సుజాత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వి. రేణుక, ఎస్. కళమ్మ, పీ. నిర్మలమ్మ, ఎం. నిర్మల, సత్యవతి, కవిత, లత, అలాగే ఉపాధ్యాయులు పి. స్వామి, వి. రాజశేఖర్, ఎస్. విజేత, జె. శోభారాణి, ఎ. అరుణ, వణిజ, సంతోషా, మహేశ్వరి కుమారి, విద్యార్థి?విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో పారదర్శకంగానే సాగుతున్న

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు...

- బిందెమ్ గడ్డ తండా గ్రామపంచాయతీలో అర్హులకే తీర్మానించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు
- అవకతవకలకు చోటు లేకుండా సామాన్యులకే ఇందిరమ్మ ఇండ్లు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 20):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో అవినీతి అనే కథనం ఈనెల 11న సూర్య దినపత్రికలో వెలువడిన సందర్భంగా మండల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ గురువారం బిందెం గడ్డ తాండ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. గ్రామపంచాయతీకి చెందిన నేనావత్ హెూబ్యా నాయక్, అర్హత లేకపోయినా మంజూరు ఒకరికి, నిర్మించేది మరొకరు అన్న అంశంపై పూర్తిగా పరిశీలించడం జరిగింది. తదనంతరం సూర్య దినపత్రికతో ఎంపీడీవో రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ... గ్రామానికి చెందిన హెూబ్యానాయక్ అనే వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినప్పటికీ కట్టుకోవడానికి ఇంటి స్థలం అనుకూలంగా లేకపోవడంతో తన అల్లుడైన రాజు కు, సంబంధించిన స్థలాన్ని ఖరీదు చేసి ఇందిరమ్మ ఇల్లును నిర్మించుకుంటున్నాడని చేసిన విచారణలో తేలినట్లు ఎంపీడీవో తెలియజేశారు. ఇందులో ఎలాంటి అవకతవకలకు తావు లేదని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని ఏలాంటి అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు పనిచేస్తున్నారని అన్నారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ళను వినియోగించుకున్న లబ్దిదారులు పారదర్శకంగానే నిర్మించుకోవడం జరుగుతుందని తెలియజేశారు.


18మ తన సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకుంటున్న హెూబ్యా నాయక్

# నిర్మాణ విస్తీర్ణం సాధారణంగా 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్య నిర్మించుకోవాలి

- గృహ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాల ఏ ఈ పర్యవేక్షణలో కీలక పాత్ర పోషిస్తారు
- ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవచ్చు
- ఏలాంటి సందేహాలు ఉన్న ఫోన్ చేయండి96405 93730
- మధ్యవర్తులను ఆశ్రయించకండి
- హౌసింగ్ ఏఈ ప్రశాంత్ రాథోడ్



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(నవంబర్ 20): తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తుందని అర్హులైన లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ ప్రశాంత్ రాథోడ్ లబ్ధిదారులకు సూచనలు చేశారు. గురువారం తాండూరు మండల పరిధిలోని గౌతపూర్, జి న్ గుర్తి చింతామణి పట్నం, పర్వతాపూర్, చెంగోల్ గ్రామంలో ఇందిరమ్మ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు ఆర్థిక క్రమశిక్షణతో నిర్మాణం చేపడితే ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల రూపాయలతోనే ఇంటి నిర్మాణం పూర్తి చేయవచ్చని అన్నారు. మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దని లబ్ధిదారులకు సూచించారు ఇందిరమ్మ ఇండ్ల వైశాల్యంలో 4 00 స్క్వేర్ ఫీట్స్ తక్కువ కాకుండా 600 స్క్వేర్ ఫీట్స్ ఎక్కువ కాకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇల్లు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టితే 5 లక్షల రూపాయలతో పూర్తి చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి సందేహాలు, అపోహాలు ఉన్న నేరుగా ఈ నెంబర్ కు 91 96405 93730 ఫోన్ చేయాలని లబ్దిదారులకు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ అధ్యాత్మిక భావాలను కలిగి ఉండాలి...

- అన్నదానం మహా గొప్పదనం
- తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ విఠల్ నాయక్ వెల్లడి

**తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 20):** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపమని తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ పేర్కొన్నారు. గురువారం తాండూర్ లోని కట్ట మైసమ్మ ఆలయంలో, చివరి కార్తీక మాసాన్ని పురస్కరించుకొని, ఆలంపల్లి ప్రకాష్ దంపతులు అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, విఠల్ నాయక్,మాజీ కౌన్సిలర్ నీరజ...అన్నదాతను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ... కట్ట మైసమ్మ తల్లి మహా మహిమగల దేవతన్ని భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే దైవమని అన్నారు.గత 3 సంవత్సరాల నుంచి ఆదర్శనగర్ లోని కట్టమైసమ్మ ఆలయంలో అన్నదానం చేస్తున్న ప్రకాష్ కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని, అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ప్రతి ఒక్కరూ ప్రకాష్ ను ఆదర్శంగా తీసుకొని... సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతను అలవర్చుకోవాలని తెలిపారు. కనీసం వారానికి ఒక రోజైనా ఆలయ సన్నిధిలో గడపాలని అన్నారు. నీ మతం నా మతం గొప్పది అంటూ వివాదాలకు పోకుండా, అన్ని మతాలకతీతంగా భగవంతుని పూజించాలని స్పష్టం చేశారు. ముస్లిం లో అల్లాను పూజిస్తారు, క్రైస్తవులు జీసస్ ను ప్రార్థిస్తారు కానీ హిందువులు మాత్రం అన్ని మతాలను దైవంగా భావిస్తారని స్పష్టీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి!

- వీఆర్ఏల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్



**యాలాల మేజర్ న్యూస్ :(నవంబర్ 20)** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం,61 ఏళ్ళు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని జేఏసీ డిమాండ్ చేశారు.యాలాల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ... జీవో నం.81 ప్రకారం, 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల ఉద్యోగాలను వారసులకు ఇవ్వాలన్నారు,వీఆర్ఏల వారసులలో ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో చెప్పారని ఆయన గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చాక వీరికి ఉద్యోగాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాలన్నారు.వీరికి ఉద్యోగాలు ఇస్తే ,రెవెన్యూ శాఖ బలోపేతంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి దక్కుతుందన్నారు. వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కేటాయించడంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా స్థానిక ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు.

## నేడు తాండూరులో బీసీ నిరసన

### బీసీ నేత రాజ్ కుమార్ వెల్లడి



తాండూరు,మేజర్ న్యూస్ (నవంబర్ 20):తాండూరు పట్టణంలో నేడు శుక్రవారం నాడు బీసీ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు. బీసీ సమాజానికి 42శాతం రిజర్వేషన్లను చట్ట బద్దం చేయాలి అని బీసీ శ్రేణులు నిరసనకు దిగారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులైన రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు నేడు 11 గంటలకు టౌన్‌లోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టనున్నట్లు రాజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలి అని రాజ్ కోరారు.

## విద్యార్థులను క్రమం తప్పకుండా

# పాఠశాలకు పంపించాలి...

### కాంప్లెక్స్ జీహెచ్ఎం శరత్ కృష్ణ



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 20)** విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని కాంప్లెక్స్ జీహెచ్ఎం శరత్ కృష్ణ అన్నారు. గురువారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడానికి ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, కాంప్లెక్స్ కార్యదర్శి వీరేశం, సీఆర్పీ గాంగ్యానాయక్ ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి వెళ్లి సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు బడి బయట ఉన్న విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో మాట్లాడుతూ...బడికి వెళ్ళే వయస్సు ఉన్న పిల్లలను ఎవరు కూడా ఇతర పనులకు పంపకుండా ప్రతిరోజూ పాఠశాలకు పంపించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ కార్యదర్శి వీరేశం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, దేవుల తదితరులు పాల్గొన్నారు.

# కొత్త' ఏవో'లకు అడ్మినిస్ట్రేషన్‌పై అవగాహన : డీఎంహెచ్‌వో ఏవో శఫీయోద్దీన్

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 20) :**
కొత్తగా కొలువులోకి చేరనున్న ఏవోలకు డీఎంహెచ్‌వో ఏవో మహమ్మద్ శఫియోద్దీన్ గురువారం వైద్యారోగ్యశాఖ నిర్వహణపై అవగాహన కల్పించారు. గ్రూప్–1లో మల్టీజోన్–1, మల్టీజోన్–2లో ఎంపికైన అభ్యర్థులు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. రాజేంద్రనగర్ పరిధిలోని మహిళ్వార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ వైద్య సేవలను పరిశీలించారు. రంగారెడ్డి జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ, గ్రామీణ వైద్యశాలలు ఉంటాయని, పరిపాలన నిర్మాణంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా (డీఎంహెచ్‌వో) ఉంటారని, ఆయన ఆధ్వర్యంలో పరిపాలన వ్యవహారాలు జరుగుతాయని ఏవో వివరించారు. వైద్యులు, నర్సులు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు(ఎంపిహెచ్‌ఏ), ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు వివిధ స్థాయిలో పనిచేస్తారని తెలిపారు. పల్స్ పోలియో, మాత శిశు సంరక్షణ, అంటువ్యాధుల నియంత్రణ వంటి సేవలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో అడ్మినిస్ట్రేషన్, రికార్డుల నిర్వహణ, వైద్యశాఖలో కొనసాగే వివిధ విభాగాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో అకౌంట్ ఆఫీసర్ ఎన్‌హెచ్‌ఎం నాగరాజు, సూపరిండెంట్ ఈశ్వర్, రాష్ట్ర అసిసిస్టెంట్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్, ఆఫీస్ సూపరిండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నవీన్ ఉన్నారు.





# సాధారణ ప్రసవాలకు ప్రాముఖ్యతనివ్వాలి

**• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణ కుమారి**



సమావేశంలో మాట్లాడుతున్న డిఎం ఎచ్ఓ స్వర్ణ కుమారి

**వికారాబాద్,మేజర్ న్యూస్ (నవంబర్ 20):** మాతా శిశు సంరక్షణ సేవలు తప్పనిసరిగా అందించడమే కాకుండా వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని డిఎం ఎచ్ఓ స్వర్ణ కుమారి పేర్కొన్నారు. గురువారం ఐడిఓసి కాంప్లెక్స్ లోని మీటింగ్ హాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ సేవలు తప్పనిసరిగా అందించడమే కాకుండా వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించి సాధారణ ప్రసవాలు జరిగే విధంగా అవగాహన కల్పించాలని, సిజేరియన్ ప్రసవాలు అధికంగా చేస్తున్న ఆసుపత్రులలో అందుకు గల కారణాలను ఆడిట్ చేయాలని సూచించారు మరియు శిశు మరణాలను తగ్గించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సంకల్ప్ అనే కార్యక్రమం ద్వారా తల్లిపాల యొక్క ప్రాముఖ్యత, బిడ్డ పుట్టిన వెంటనే మొదటి గంటలోపు తల్లిపాలు పట్టించడం, బిడ్డ సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ సేవలు , శిష్యులకు అనారోగ్యం కలిగినప్పుడు వారికోసం ప్రత్యేక వార్డులు వంటివి ఏర్పాటు చేసి శిశు మరణాలను తగ్గించడం కోసం ఏర్పాట్లు చేసినట్లుగా తెలిపారు. వికారాబాద్ జిల్లా ఆస్పత్రిలో వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం 23 పడకలతో ప్రత్యేక జిరియాట్రిక్ వార్డ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో ప్రత్యేకంగా వృద్ధులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలకు చికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు. జీవనశైలి వ్యాధులు ఉన్న వారిని గుర్తించి వారికి కావలసిన మందులు అందించడం మరియు వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం చేయాలని సూచించారు. ఈనెల 21 నుండి డిసెంబర్ 4 వరకు 15 రోజులపాటు వేసక్టమీ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నందున ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి కనీసం ఒక్క వే సిక్టమీ ఆపరేషన్ అయినా చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం ఎచ్ఓ డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రవీంద్ర యాదవ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నిరోషా, డాక్టర్ గోపాల్, డిప్యూటీ డెమో శ్రీనివాసులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.



## మెరుగైన విద్యుత్ సరఫరాకు నిరంతర కృషి
## విద్యుత్ సిఈ పాండ్యా నాయక్



బ్రేకర్ ప్రారంభిస్తున్న విద్యుత్ సిఈ, అధికారులు.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 20) విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు ట్రాన్స్ కో నిరంతరం కృషి చేస్తుందని సంస్థ సిఈ పాండ్యా నాయక్ చెప్పారు. గురువారం ఆమనగల్లు మండలంలోని పోలేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో పోలేపల్లి గ్రామానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన బ్రేకర్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వినియోగదారులు బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యుత్ అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ ఇ మోహన్, డిఈ గోపాలకృష్ణ, ఏడిఈ బాలకృష్ణ, ఏఈ శంకర్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### తట్టెపల్లిలో చీకటి పడగానే
# డ్రోన్‌లు ప్రత్యక్ష్యం

**• గ్రామంపై చుట్టు చెక్కర్లు**
**• భయందోలనకు గురవుతున్న ప్రజలు**



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (నవంబర్ 20):** ఇరువై రోజుల క్రితం పెద్దేముల్ మండలంలో చీకటి పడగాన్నే సుమారు నాలుగు డ్రోన్లు ఎగురుతు గ్రామాలల్లో చెక్కర్లు కొడుతు ప్రత్యక్ష్యం అయ్యాయి. వాటిని గుర్తించడానికి తాండూరు రూరల్ సీఐ నగేష్, పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్‌తో పాటు పలు గ్రామాలు ప్రజలు రహస్యాన్ని కనిపెట్టడానికి నానా ప్రయత్నాలు చేశారు. కాని చివరకు కనిపెట్ట లేక పోయిరు. అది మరువక ముందే మళ్లీ పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి గ్రామ శివారుల్లో గత రెండు రోజుల నుండి మళ్లీ ఓ డ్రోన్ ప్రత్యక్ష్యం కావడం,గ్రామంలో పై చెక్కర్లు కొట్టడంతో గ్రామస్థులు భయందోళనకు గురవుతున్నారు.

గత ఇరువై రోజుల క్రితం పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి, ఇందూరు, నర్సపూర్, రుద్రారం, ఆత్కూర్, గోపాల్‌పూర్‌తో పాటు పలు గ్రామాలల్లో సుమారు నాలుగు డ్రోన్లు రాత్రి కాగానే గ్రామాలపై చెక్కర్లు కొట్టడంతో ప్రజలు భయందోళనకు గురైన విషయం అందరికి తెలసిందే. తట్టెపల్లి శివారుల్లో గత రెండు రోజుల నుండి మినుకు మినుకు మంటు రాత్రిల్లు ఓ డ్రోన్ తిరుగడంతో గ్రామీణ ప్రజలు భయపడుతున్నారు. రాత్రి పడగాన్నె డ్రోన్‌లు ఎక్కడి నుండి వస్తున్నాయి, ఎవరు ఎగురవేస్తున్నారని పలు గ్రామాలల్లో చర్చనీయాంశంగా మారింది.

### నాసికరం పనులతో
# స్థానికులకు ఇబ్బంది...




**మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 20) :** నాసిరకం పనులతో ప్రజల సోమ్ము దుర్వినియోగం అవుతుందని బిఆర్ఎస్ నాయకులు సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్‌షిప్ వెళ్లే దారిలో కిజేరా కాలనీ మురుగు నీటి కాలువ నిమిత్తం ఈ మధ్య మనికొండ మున్సిపల్ స్థానిక మాజీ కో అప్షన్ మెంబర్ ఆద్వర్యంలో రోడ్డు త్రవ్వకాలు చేయడం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా సీతరాం దూళిపాళ మాట్లడుతూ మున్సిపల్‌లోని రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని, రోడ్లు త్రవ్వి ఒక్కడ పడితే అక్కడ మట్టికుప్పలను వదిలి వెల్లడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారుతుందని అన్నారు. అధికారులు వెంటనే స్పందంచి సమస్యలను పరిష్కరించాలని కొరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన సలహాదారు బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి త దితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా
## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**జగ్గంగూడ గ్రామస్తురాలు కలమ్మకు రూ.57 వేల ఆర్థిక సహాయం**



**శామిర్ పేట,మేజర్ న్యూస్ (నవంబర్, 20):**
నియోజకవర్గంలోని జగ్గంగూడ గ్రామానికి చెందిన చీకుర్త కలమ్మ కి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ.57,000 చెక్కును గురువారం మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసనసభ్యులు చామకుర మల్లారెడ్డి సహకారంతో అందజేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయుక్తంగా మారుతుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూశ్రీ..."జనాలకు కష్టం వచ్చినప్పుడు ప్రభుత్వం అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యం. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమంది అర్హులకు ఉపశమనం కలుగుతోంది.. మేడ్చల్ నియోజకవర్గంలో ఎవరికైనా ఇలాంటి సహాయం అవసరమైతే, వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, హరిమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అనిల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, నాగరాజు, సుధాకర్, కుమార్, మల్లేష్, బాబు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు గౌరవం-సురక్షణ-సమానత్వం కల్పించాలి

● బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు గోగుల సరిత ● పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి ● అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ● ఘనంగా అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 20):**
అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశపు మందిరంలో ఘనంగా గురువారం నిర్వహించారు. బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.

**పిల్లలకు ప్రాథమిక హక్కులు అందాలి :**
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు గోగుల సరిత మాట్లాడుతూ,.. పిల్లలు గౌరవంతో జీవించడం, విద్యను పొందడం, రక్షణ పొందడం వంటి ప్రాథమిక హక్కులను ప్రతి పెద్ద గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసం, ఆనందం, సమానత్వం కలిగి పెరుగాలంటే సురక్షిత వాతావరణం తప్పనిసరి అని పేర్కొన్నారు. పిల్లలు సమాజంలో భాగస్వాములుగా ఎదగడానికి అందరం ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు.

**సమాజం బాధ్యతగా వ్యవహరించాలి - అదనపు కలెక్టర్:**
ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ,.. ప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసంతో, ఆనందంగా ఎదగాలంటే సమాజం అందరికీ సమాన వాతావరణం కల్పించాలని సూచించారు. బాలల హక్కులను కాపాడటం మనందరి బాధ్యత అని, అవగాహనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**విద్య ప్రతి చిన్నారి హక్కే - సిడబ్ల్యుసి చైర్‌పర్సన్:**
సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ రాజారెడ్డి మాట్లాడుతూ,.. ప్రతి పిల్లవాడికి విద్యను పొందే హక్కు ఉందని, వారి అభివృద్ధి కోసం తల్లిదండ్రులు-సమాజం కలసి పనిచేయాలి అన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణ కోసం కమిటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

**హక్కుల ఉల్లంఘనపై వెంటనే 1098కి ఫిర్యాదు చేయాలి:**
జిల్లా సంక్షేమ అధికారిణి శారద మాట్లాడుతూ,.. పిల్లల హక్కులు ఎక్కడైనా ఉల్లంఘించబడుతున్నట్లు గమనించిన వెంటనే 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని, విద్యతో ఏదైనా సాధించగలరని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారిణి వసంత రెడ్డి, డిపిఆర్‌వో స్వర్ణలత, జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు అర్చన, నాగ జయశ్రీ, రామ్మోహన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, జిల్లా బాలల సంరక్షణ విభాగ సిబ్బంది,జిల్లా విద్యాశాఖ ప్రతినిధులు, నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు.



# తట్టెపల్లి పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డికి ఉత్తమ అవార్డు

● సహకార కమీషనర్ - డీసీఓ చేతుల మీదుగా అవార్డుఅందచేత ● తట్టెపల్లి పీఏసీఎస్‌లో రెండు కోట్ల టర్నోవర్‌లో ఉన్న బ్యాంకును రూ.15 కోట్లకు చేర్చిన చైర్మన్‌ను అభినందించిన సీఈఓ రాజమౌళి



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 20):**
హైద్రాబాద్‌లో గత వారం రోజుల నుండి జరిగిన సహకార వారోత్సవాల్లో డీసీసీబీ మాజీ చైర్మన్, ప్రస్తుత పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రుద్రారం పి. లక్ష్మారెడ్డి గురువారం సహకార వారోత్సవంలో సహకార సమీషనర్, వికారాబాద్ జిల్లా డీసీఓ చేతుల మీదుగా అవార్డును లక్ష్మారెడ్డి అందుకున్నారు. మొదటి సారి డీసీసీబీ చైర్మన్ కావడం, రెండవ సారీ డీసీసీబీ డైరక్టర్ కావడంతో అవార్డు అందచేయడం జరిగిందని సహకార సంఘం సభ్యులు తెలియచేశారు. పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక సహకార సంఘంను 2013లో మొదటి సారి చైర్మన్ లక్ష్మారెడ్డి అయిన సమయంలో రెండు కోట్ల టర్నోవర్‌తో ఉన్న తట్టెపల్లి సహకార ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను ప్రస్తుతం రూ. 15 కోట్ల టర్నోవర్‌తో చేయడంతో పాటు రైతులకు అందు బాటుల్లో గోదాంలు ఏర్పాటు చేయడం వల్ల వారికి ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగిందని తట్టెపల్లి పీఏసీఎస్ సీఈఓ రాజమౌళి తెలియచేశాడు.

**చైర్మన్‌కు అభినందనలు తెలపిన సీఈఓ**
తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లక్ష్మారెడ్డికి సహకార వారోత్సవాల్లో అవార్డు పోందడంతో తట్టెపల్లి పీఏసీఎస్ సీఈఓ రాజమౌళితో పాటు సిబ్బంది పాలక వర్గం సభ్యులు ఆయనను అభినందించారు. మరెన్నో అవార్డులు సాధించాలన్నారు.

# కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి...

## మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్




**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 20):**
కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మార్కెట్ కార్యాలయ చాంబర్లో గురువారం పాలకవర్గం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో మార్కెట్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో రూ. 50లక్షలతో మార్కెట్ యార్డ్ భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మార్కెట్ యాడ్ అభివృద్ధి, పంటల ఉత్పత్తుల క్రయ, విక్రయాలతో పాటు రైతులకు సేవలందించడం కోసం కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ల అభివృద్ధికి నిధుల కేటాయింపులో సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, డైరెక్టర్లు రాంచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలు

## : డా. ఉమా గౌరి చేతుల మీదుగా పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్,(నవంబర్, 20):
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో, జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అన్ని ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫామ్ చీరలను అందజేశారు. ఒక్కొక్క ఆశా కార్యకర్తకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. సీ. ఉమా గౌరి నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఉమా గౌరి మాట్లాడుతూ.. "ఆశా కార్యకర్తలు గ్రామీణ-పట్టణ ఆరోగ్య సేవల బలోపేతానికి మూలస్తంభాలు. తల్లీ-శిశు ఆరోగ్య పరిరక్షణ, రోగ నిరోధక కార్యక్రమాలు, ఫీల్డ్ లెవెల్ సేవల్లో ఆశాల పాత్ర అమూల్యం. ప్రజలకు చేరువైన ఆరోగ్య సేవలు అందించడంలో వీరి కృషి ప్రశంసనీయమైనది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఎన్ హెచ్ యం), జిల్లా పబ్లిక్ హెల్త్ నోడల్ ఆఫీసర్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఉన్నత సేవలకు ఉత్తమ పురస్కారం...

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉత్తమ పిఏసిఎస్ చైర్మన్‌గా కనకం మొగులయ్య



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 20)** కుల్కచర్ల మండలంలోని పిఏసిఎస్ చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న కనకం మొగులయ్య ఉత్తమ పిఏసిఎస్ చైర్మన్‌గా అవార్డు దక్కించుకున్నారు. గురువారం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ పిఏసిఎస్ అవార్డును ఉన్నత అధికారుల చేతుల మీదుగా అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా కనకం మొగులయ్య మాట్లాడుతూ.. రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ఎరువులు విత్తనాలు అందించడంలో రైతులకు సహకరించినందుకు ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ అవార్డుతో రైతులకు మరింత మేలు చేయటానికి తనపై మరింత బాధ్యత పెరిగింది అన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్



కీసర,మేజర్ న్యూస్,(నవంబర్ 20):
లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది నుండి చెక్కులకు రాష్ట్ర ప్రభుత్వం అందించినట్లు కీసర కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జూపల్లి రవీందర్ తెలియజేశారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపల్ కీసర వార్డు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పార్టీ నేతలతో కలిసి అందజేశారు. కీసర గ్రామానికి చెందిన వంటిపులి లావణ్య (27,500/-), చిలుక శ్రీనివాస్ (25,000/-), రామిడి సాయి (25,000/-)ల చొప్పున చెక్కులను అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ముద్దం వెంకటేష్, తటాకం లక్ష్మణ్, చర్లపల్లి కృష్ణా రెడ్డి, కర్రె భిక్షపతిలు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేసిన రాజు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 20):విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా ఎండ, వాన, చలికి నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తున్న విద్యుత్ సిబ్బంది సేవలు మరువలేనివని సామాజిక సంఘకర్త ఘనాటే రాజు అన్నారు. ఈ మేరకు గురువారం రాజు తన వంతు సహాయంగా పహాడి షరీఫ్ పరిధి విద్యుత్ ఫీడర్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చలికాలంలో రాత్రి, పగలు నిరంతరం సేవలు అందిస్తారని, వారి సేవలను గుర్తించి తన వంతు సహాయంగా దుప్పట్లు పంపిణీ చేశానని అన్నారు. ప్రతి ఒక్కరు విద్యుత్ సిబ్బంది సేవలను గుర్తించాలని కోరారు. అనంతరం దుప్పట్లు అందుకున్న విద్యుత్ సిబ్బంది ఘనాటే రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో హరి, కృష్ణ విజయ్ తదితరులు ఉన్నారు.



# ఎన్‌హెచ్-163 రోడ్డు పనులు 9నెలలో పూర్తి చేయిస్తాం

▶▶ కేసు వెకెట్ చేయించడంలో బీజేపీ, బీఆర్ఎస్ విఫలం ▶▶ పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ▶▶ కాలపరిమితిలోపే రోడ్డు పూర్తి ▶▶ చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ▶▶ సీఎం చొరవతో ఎన్‌జీటీలో కేసు వెకెట్ ▶▶ కొడంగల్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ▶▶ సీఎం చొరవతో ఎన్‌జీటీలో కేసు వెకెట్ ▶▶ కొడంగల్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 20): హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పనులను కాల పరిమితిలోపుపూర్తిచేస్తామని వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, కొడంగల్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిలతో కలిసి హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు పనుల విస్తరణపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.... హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి- 163 అప్పా జంక్షన్-మన్నెగూడ వరకు నాటి యూపీఏ హయంలో అంకుర్పారణ జరిగిందని, నాటి కేంద్ర మంత్రులు అస్కార్ ఫేర్నాడేంజ్, జైపాల్‌రెడ్డిలను రోడ్డు విస్తరణ అవశక్యత గురించి వివరించడం జరిగిందన్నారు. దివంగత సీఎం రోశయ్య, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి రహదారి డీపీఆర్ మంజూరుకు కలవడం జరిగిందన్నారు. 2017లో రహదారి విస్తరణకు ఆమోదం వచ్చిందని, 2021లో నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందన్నిరు. ఇన్నాళ్లు ఎన్‌జీటీలో మర్రి చెట్లను రక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసులు వేశారని, ఎన్‌జీటీలో కేసులు వాధించడంలో, పర్యవరణవేత్తలతో సంప్రదింపులు జరిపి కేసును విరమింపజేయడంలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి పర్యావరణ ప్రేమికులతో పలు దఫాలుగా చర్చలు జరిపి ఎన్‌జీటీలో కేసుపై స్టే తీసుకురావడం జరిగిందన్నారు. అక్టోబర్ 31న ఎన్‌జీటీలో రహదారి విస్తరణకు అడ్డంకులు తొలగాయని, వెంటనే పనులు ప్రారంభించామని తెలిపారు. దురదృష్టవశాత్తు నవంబర్ 3న ఆర్టీసీ బస్సు, టిప్పర్ అధిక లోడ్ వల్ల ఘోర ప్రమాదం జరిగి 19మంది చనిపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి గురై మృతులకు రూ.7లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారన్నారు. 18నెలల కాలపరిమితి కంటే 9నెలలనే రోడ్డు పూర్తి చేయించేలా ఎన్‌హెచ్ అధికారులకు, కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డికి ఆదేశించడం జరిగిందన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణలో చేవెళ్ల, మెయినాబాద్ బైపాస్‌లు, 15ప్రాంతాలు చిల్కూర్, బాస్కర్ మెడికల్ కళాశాల, సురంగల్, కనకమామిడి, కేతిరెడ్డిపల్లి, తోల్కట్ట, ముడిమ్యాల, పల్గుట్ట, చేవెళ్ల బైపాస్ షాద్‌నగర్ రోడ్డు, దామరిగిద్ద, మీర్జగూడ, ఖానాపూర్, చిట్టెంపల్లి, కండ్లపల్లి, మీర్జాపూర్ అండర్‌పాస్‌లు నిర్మాణం జరుగుతాయని తెలిపారు.రూ.50కోట్లతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టు రైలుమార్గం, హకీంపేటలో ఇండస్ట్రీయల్ పార్కు(హబ్) నిర్మాణంకు కృషి చేస్తున్నామని, కొత్వాల్‌గూడ రింగ్‌రోడ్డు ఎగ్జిట్-13 నుంచి షాబాద్,తిర్మాలపూర్, మాచన్‌పల్లి, మూట్పూర్, చిన్న ఉమ్మెంతాల, యాబాజిగూడ, రాపోల్, సయ్యాద్‌పల్లి, పూడూర్, డోర్నాల్‌పల్లి, పాల్గెపల్లి, అయనాపూర్, హకీంపేట్, ఎడ్జీపూర్, నాచారం, కొడంగల్, కోస్గి మీదుగా నాలుగు లైన్ల రోడ్డు కానుందని వివరించారు. చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభించి చేవెళ్ల, పరిగి, వికారాబాద్, తాండూర్ ప్రాంతాలకు తాగునీటితో సస్యశ్యామలం చేస్తామని తెలిపారు.



తిరుపతిరెడ్డి సన్మానిస్తున్న నాయకులు

## కాలపరిమితిలోపే రోడ్డు పూర్తి : చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పనులు కాలపరిమితిలోపే పూర్తి చేయిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు 46కిలో మీటర్ల రోడ్డు విస్తరణకు రూ.1000 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఎన్‌జీటీ కేసు వల్ల రోడ్డు విస్తరణ అలస్యం జరిగిందన్నారు. ప్రజల్లో ఆపోహాలను నివృత్తి చేసేందుకు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కృషితోనే రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా చేవెళ్ల నియోజకవర్గంలోని రోడ్లు అధ్వాన్యంగా మారాయని సీఎం దృష్టికి తీసుకెళ్లాడం జరిగిందన్నారు. చేవెళ్ల అభివృద్ధికి కృషి చేస్తానని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు.

## సీఎం చొరవతో ఎన్‌జీటీలో కేసు వెకెట్ : కొడంగల్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో ఎన్‌జీటీలో కేసు వెకెట్ అయ్యిందని, దీంతో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయని కొడంగల్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం, అలసత్వం వల్లే రహదారి పనులు అలస్యం అయ్యాయన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎన్నో మార్లు విన్నవించడం జరిగిందన్నారు. కాలపరిమితిలోపే రోడ్డు పనులు పూర్తవుతాయన్నారు.

## రంగారెడ్డి జిల్లా పరిస్థితి ఘోరం: తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

రాష్ట్రానికి రంగారెడ్డి జిల్లా నుంచి అధిక ఆదాయం దండిగా ఉన్న అభివృద్ధి మాత్రం అంతతంతానే ఉందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాలోని విలువైన భూముల వేలం ద్వారా రాష్ట్రానికి ఇతరాత్ర వనరులు, రాష్ట్రానికి అధిక ఆదాయం వస్తుందని, అయిన జిల్లా మాత్రం ఘోరంగా ఉందని ఆవేధన వ్యక్తం చేశారు. కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, సిరిసిల్ల తదితర జిల్లాలకు వెళ్లే రోడ్డుమార్గాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. మీర్జాగూడ వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో తాండూర్ ప్రాంతానికి చెందిన వారే అధికమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. మరో సంఘటన జరగకముందే రోడ్డు పనులు వేగవంతంగా చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర పొలూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీలు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, కాలె శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్‌రెడ్డి, ఎండీ.జహంగీర్, పడాల ప్రభాకర్, నర్సింలు, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ముడిమ్యాల సోసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, డైరెక్టర్లు జనార్ధన్, పడాల రాములు, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, సోషల్ మీడియా ఇంచార్జ్ మాణిక్యం, నాయకులు నరేందర్‌గౌడ్, రవీందర్, తదితరులు ఉన్నారు.

# యేండ్లు గడుస్తున్నా.. పూర్తికి నోచుకోని నర్సాయపల్లి జి.పి బిల్డింగ్

▶▶ గత ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలంలోని 8 జి.పిలకు నూతన భవనాలు మంజూరు ▶▶ నర్సాయపల్లి, నల్లజెర్వు మినహా కొత్తబ్రాహ్మణపల్లి, నల్లవారిపల్లి జి.పి బిల్డింగ్‌లు పూర్తికాగా నిర్మాణ తుదిదశలో మరో 4 జి.పి బిల్డింగ్‌లు ▶▶ ఎంఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.20లక్షలతో చేపట్టిన ఒక్కో భవన నిర్మాణం ▶▶ యేండ్లు గడుస్తున్నా పూర్తికాక స్లాబ్‌కే పరిమితమైన నర్సాయపల్లి జి.పి బిల్డింగ్‌తో పాత ప్రాథమికపాఠశాల గది నుండే పంచాయతి సేవలు ▶▶ అధికారులు వెంటనే స్పందించి గ్రామపంచాయతి నూతన భవనాన్ని సత్వరమే పూర్తికి చర్యలు చేపట్టాలంటున్న గ్రామస్థులు



స్లాబ్‌కే పరిమితమైన నర్సాయపల్లి గ్రామపంచాయతి నూతన భవన నిర్మాణం




గత ప్రభుత్వ హాయంలో జి.పి బిల్డింగ్ నిర్మాణానికి ఏర్పాటుచేసిన శిలాఫలకం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 20): ప్రజలకు పరిపాలన సేవలందించేందుకు వీలుగా శిధిలావస్థకు చేరిన, అద్దగదుల్లో కొనసాగుతున్న గ్రామపంచాయతి భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు గత ప్రభుత్వం మాడ్గుల మండలంంలోని 8 గ్రామపంచాయతిలకు నూతన భవనాలు మంజూరుచేసింది. మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం నిధులు 20లక్షల రూపాయలతో చేపట్టే ఒక్కో గ్రామపంచాయతి భవన నిర్మాణాలకు సకాలంలో బిల్లులు అందకనో లేక అధికారుల పర్యవేక్షణ లోపమో తెలియదు కాని మండల పరిధిలోని నర్సాయపల్లి గ్రామపంచాయతి పాతభవనం కూల్చి నూతన భవన నిర్మాణం మొదలుపెట్టి యేండ్లు గడుస్తున్నా కేవలం స్లాబ్‌కే పరిమితమై గ్రామస్థులతో పాటు మాడ్గుల-మాల్ రహదారిపై రాకపోకలు సాగిస్తున్న ప్రజలను విస్తుగొలుపుతున్నది. కాగా ఈ భవన నిర్మాణానికి అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, అప్పటి మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి 2023 జూలై 5న శంఖుస్థాపన చేయగా అట్టి భవన నిర్మాణ కాంట్రాక్టర్ పిల్లర్లు మొదలు స్లాబ్ నిర్మాణం పూర్తిచేసినప్పటికి ఆయనకు ప్రభుత్వం ద్వారా సకాలంలో బిల్లులు అందలేదని తెలిసింది. అదేవిధంగా నల్లజెర్వు గ్రామపంచాయతి నూతన భవన నిర్మాణం అసంపూర్తిగా మిగిలినట్లు తెలిసింది. ఈ క్రమంలో మాడ్గుల మండలంలోని కొత్తబ్రాహ్మణపల్లి, నల్లవారిపల్లి గ్రామపంచాయతిల నూతన భవన నిర్మాణాలు పూర్తయి వినియోగంలోకి రాగా మండల పరిధిలోని గుడితాండ, ఫిరోజ్‌నగర్, జయరాంతాండ, కాశగూడెం గ్రామపంచాయతిల నూతన భవన నిర్మాణాలు తుదిదశకు చేరినట్లు మండల పంచాయతి అధికారి వేజన్న వివరించారు. ఇదిలా వుండగా నర్సాయపల్లి గ్రామపంచాయతి నూతన భవన నిర్మాణం స్లాబ్‌కే పరిమితం కావడంతో గ్రామకార్యదర్శి స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాతభవనంలోని గది నుండే సేవలు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పాఠశాల ఆవరణలో ప్రస్తుతం అధనపు గధుల నిర్మాణానికి సంబంధించి పిల్లర్ గోతులు తీసిన మట్టితో నిండివుండగా ఇరుకైన గదిలో కార్యదర్శి ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామసభలు, మండల అధికారుల సందర్శన సమయంలో సరైన స్థలం లేక ఇటు గ్రామస్థులకు, అటు కార్యదర్శికి సైతం ఎట్టు పాలుపోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధితశాఖల అధికారులు ప్రత్యేక చొరవచూపి స్లాబ్‌కే పరిమితమైన నర్సాయపల్లి గ్రామపంచాయతి నూతన భవన నిర్మాణాన్ని పూర్తిచేసి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



గ్రామపంచాయతి పాలనా సేవలకు వినియోగిస్తున్న పాత ప్రాథమిక పాఠశాల గది

# రహదారి గుంతలమయం... ప్రయాణం ఎలా..?





**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 20):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్ నుండి శ్రీరంగవరం వరకు 12 కిలోమీటర్ల రహదారి పూర్తిగా గుంతలమయమై ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. గిర్మాపూర్, రాయిలాపూర్ గ్రామాల పరిసరాల్లో క్రషర్లు ఎక్కువగా ఉండటంతో భారీ టిప్పర్ వాహనాలు అనునిత్యం ప్రయాణిస్తున్నాయి. ఈ భారీ వాహనాల రాకపోకల వల్ల రహదారి దెబ్బతిని, పరిస్థితి మరింత దిగజారిపోయిందని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామాల అభివృద్ధికి పునాది లాంటి రహదారులు ఇలా పాడైపోవడంతో ద్విచక్ర వాహనదారులు తరచుగా అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారని, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ రహదారికి సరైన మరమ్మతులు జరగకపోవడంతో గుంతలు మరింత పెరిగి రహదారి పూర్తిగా అస్తవ్యస్తమైందని ప్రజలు చెబుతున్నారు.

**"నరక రహదారిగా మారింది"**
**- రాఘవరెడ్డి, బీజేపీ యువజన నాయకుడు**



ఈ మార్గంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన బీజేపీ యువజన నాయకుడు రాఘవరెడ్డి మాట్లాడుతూ, "మేడ్చల్ నుండి రాయిలాపూర్ వరకు రహదారి గుంతలమయమై నరకానికి నకాలుగా మారింది. వాహనదారులు ప్రాణాలు పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టాలి" అని డిమాండ్ చేశారు.

**"అధికారులు వెంటనే స్పందించాలి":**

గిర్మాపూర్, రాయిలాపూర్, బండమాదారం, శ్రీరంగవరం గ్రామాల ప్రజలు ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ సిబ్బంది వెంటనే చర్యలు తీసుకుని ఈ రహదారిని పునర్నిర్మించాలని కోరుతున్నారు.

## రైతులు వ్యవసాయ యంత్రాల పరికరాల కోసం దరఖాస్తు చేసుకోండి

### మండల వ్యవసాయ అధికారి పరిమళ

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 20):**



చౌడాపూర్ మండల పరిధిలోని రైతులు సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ పథకంలో భాగంగా రైతులకు వ్యవసాయ యంత్రాల పరికరాలను ప్రభుత్వం సరఫరా చేస్తుంది కావున ప్రతి రైతు ఈ సద్వినియోగాన్ని ఉపయోగించుకొని దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పరిమళ రైతులకు సూచించారు. ఈ పథకం క్రింద ముందుగా ఎస్సీ,ఎస్టీ చిన్న సన్నకారు మరియు మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఎస్సీ,ఎస్టీ చిన్న సన్నకారు మరియు మహిళా రైతులకు 50 శాతం ఇతరులకు 40 శాతం సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకం క్రింద చౌడాపూర్ మండలానికి బ్యాటరీ స్ప్రేయర్ లు 76,పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్ 13,రొటావేటర్ లు 5,కల్టివేటర్/ డిస్క్ హారో లు 11,సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ 1,పవర్ వీడర్ 1,బ్రష్ కట్టర్ 1,పవర్ టిల్లర్ 1,స్ట్రా బెయిలర్ 1 కేటాయించారు కావున రైతులు తమ యొక్క పట్టదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, అప్లికేషన్ ఫారం మండల రైతు వేదికలో ఇవ్వాలని ప్రకటన ద్వారా మండల పరిధిలోని రైతులకు సూచించారు.

## నూతనకల్‌కు ఆర్టీసీ బస్సులు నేడు పునఃప్రారంభం

మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్, 20): ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో నవంబర్ 13న, బస్ స్టాప్ వద్ద నిలిపిన ఆర్టీసీ బస్సు నుంచి బ్యాటరీలు దొంగతనం కావడంతో గ్రామానికి బస్సు సర్వీసులు నిలిపివేయబడ్డాయి. ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు రోజువారీ రవాణా సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పక్క గ్రామాల నుంచి బస్సులు ఎక్కాల్సి రావడంతో ప్రయాణంలో ప్రమాదాల అవకాశాలు కూడా పెరిగాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని గురువారం రోజు గ్రామ ప్రజలు మేడ్చల్ ఆర్టీసీ డిపోను సందర్శించి డిపో మేనేజర్ సుధాకర్‌ను కలిసి, 233 నంబర్ సర్వీసులను వెంటనే పునఃప్రారంభించాలంటూ వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ, "నేటి నుంచే బస్సు సర్వీసులను పంపిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ బీఆర్ఎస్ అధ్యక్షులు చినోళ్ల భాస్కర్, డబుల్‌పూర్ పీఎస్‌సీ చైర్మన్ సురేష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ యూనిస్ పాషా, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లవంగ శ్రీకాంత్‌కు మేడ్చల్ రూరల్ బీజేపీ కోశాధికారి బాధ్యతలు

### - శాలువా కప్పి అభినందించిన పురపాలక కార్యదర్శి బండి విష్ణుమూర్తి గౌడ్



**మేడ్చల్ మేజర్ న్యూస్, (నవంబర్ 20)** భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా కోశాధికారిగా మేడ్చల్ పట్టణానికి చెందిన లవంగ శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ మాట్లాడుతూ.. "నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావుకి, మాజీ మంత్రి-మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ కి, జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్‌కి, జిల్లా-మండల స్థాయి నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.

బీజేపీ అభివృద్ధి కోసం తన వంతు కృషిని పూర్తిస్థాయిలో అందిస్తానని, నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం కార్యదర్శి బండి విష్ణుమూర్తి గౌడ్ లవంగ శ్రీకాంత్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ పురపాలక సంఘం ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగం అర్జున్, మేడ్చల్ అసెంబ్లీ కో-కన్వీనర్ గోపు నాగరాజు, మహేష్ గౌలికర్ పాల్గొన్నారు.

## లారీకి తగిలిన విద్యుత్ తీగలు.. డ్రైవర్ దుర్మరణం



మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్ 20):

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట మున్సిపాలిటీ హద్దుల్లో ఓం శ్రీ లాజిస్టిక్స్ పరిశ్రమలో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది. పరిశ్రమలో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను లారీ పైభాగం తాకడంతో డ్రైవర్ కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం మృతుడు హర్యానాకు చెందిన హకీం (35) అని గుర్తించారు. ప్రమాదానికి కారణమైన విద్యుత్ తీగల అమరికపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బెడ్ ఫోమ్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

### ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (నవంబర్, 20):**
బెడ్ ఫోమ్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఔషపూర్ కేపాల్ వద్దగల ఓ బెడ్ ఫోమ్ పరిశ్రమలో ఉదయం 10 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగగా స్థానిక యువకులు గమనించి పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. సుమారు రూ.50 లక్షల ఆస్తి జరిగినట్లు యజమాని తెలిపారు.

## మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కార్యదర్శిగా హనుమాన్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 20):**
మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కార్యదర్శిగా హనుమాన్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ నియామక ఉత్తర్వును జారీచేసి ఆయనకు అందజేశారు. కార్యదర్శిగా నియమించి పార్టీకి మరింత సేవ చేసే అవకాశం కల్పించిన బుద్ధి శ్రీనివాస్‌కు రాష్ట్ర నాయకులు పట్లోళ్ల విక్రం రెడ్డికి హనుమాన్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**చౌడాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 20):**
అంతర్జాతీయ బాలల దినోత్సవం సంధర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో బాలల గ్రామసభ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ పరిషత్ ఉన్నత పాఠశాల చౌడాపూర్ లో విద్యార్థులతో కలిసి బాలల గ్రామ సభ విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నలుగురు పంచాయతీ కార్యదర్శులకు జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించి బాలల హక్కులపై వారికి సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థుల యొక్క సూచనలు అంశాలను వారి నుంచి అధికారులు సేకరించారు.. అనంతరం విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ రాజ్ శాఖ తరపున మండల ప్రాజా పరిషత్ అభివృద్ధి అధికారి సోమలింగం, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పంచాయతీ అధికారి(ఎంపిఓ) రాజిరెడ్డి, మండల విద్యాధికారి రాంచందర్, శిక్షణ తీసుకున్న పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్,మహేష్,చంద్రకాంత్, సూపరిండెంట్ రమేష్,పంచాయతీ కార్యదర్శులు మహేష్ రెడ్డి, స్వరూప,రాధా,రాము,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 20):మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, శ్రీరామ కాలనీ బస్ స్టాప్ దగ్గర నివాసం ఉంటున్న బిద్యధర్ సేథి బాబాజీ చరణ్ సేథీ సింఘానియా ఫుడ్స్ కంపెనీలో మెకానిక్ గా పని చేస్తున్నాడు. అతని భార్య సంఘమిత్ర సేథ్(28) కాజా గూడలోని ఓ అపార్ట్మెంట్ లో పనిచేస్తుంది. ప్రతిరోజు వారిద్దరూ ఉదయం 8గంటలకు తమ విధులకు వెళ్లి, రాత్రి 8 గంటలకు ఇంటికి తిరిగి వచ్చేవారు. అయితే ఈ నెల 19న ఉదయం 8గంటలకు వారిద్దరు తమ విధులకు వెళ్లారు. రాత్రి 8 గంటలకు బాబాజీ చరణ్ తన భార్యను తీసుకెళ్లడానికి దుర్గా నగర్ బస్ స్టాప్ కు వెళ్ళాడు, కానీ అతని భార్య అక్కడికి రాలేదు, తన భార్య ఇంటికి వెళ్లి ఉండవచ్చని భావించి ఇంటికి వెళ్లి చూడగా, అక్కడ కూడా తన భార్య కనిపించలేదు. తన భార్య ఫోన్ నెంబర్ కి కాల్ చేయగా అది స్విచ్ ఆఫ్ అని ఉండడంతో, తన భార్య గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ప్రయోజనం లేకపోయింది. దీంతో బాబాజీ చరణ్, ఖాజాగూడ కు చెందిన పుష్పెంధర్ సింగ్ అనే వ్యక్తి పై అనుమానం వ్యక్తం చేస్తూ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# కలకొండ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి గ్రహణం వీడేదెన్నటికో..!

▶▶ బిఆర్ఎస్ తొలిదఫా ప్రభుత్వ హయంలో కలకొండ, కొత్తబ్రాహ్మణపల్లి, అందుగులకు 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాలు మంజూరు ▶▶ అందుగుల సబ్‌స్టేషన్ మినహా శంఖుస్థాపనలకే పరిమితమైన కలకొండ, బ్రాహ్మణపల్లి సబ్‌స్టేషన్లు ▶▶ కలకొండ సర్వేనెంబర్ 230లో గోపృతాండ రోడ్డు పక్కన అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిచే సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంఖుస్థాపన ▶▶ శంఖుస్థాపన చేసిన భూమిలో రైతుల పంటలుసాగై వుండడంతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిర్ధిష్ట ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్‌ను కోరిన విద్యుత్ కనస్ట్రక్షన్ ఏడి, ఏఇ భావన ▶▶ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టి విద్యుత్ వినియోగదారులు, రైతుల సమస్యలు పరిష్కరించాలంటున్న స్థానికులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 20): వినియోగదారులు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం బిఆర్ఎస్ తొలిదఫా ప్రభుత్వ హయంలో అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో మాడ్గుల మండలం కలకొండ, బ్రాహ్మణపల్లి, అందుగులకు 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాలు మంజూరయ్యాయి. కాగా దశాబ్ద కాలంగా అందుగుల సబ్‌స్టేషన్ మినహా కలకొండ, బ్రాహ్మణపల్లి విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణాలు ప్రారంభానికి నోచుకోకపోగా శంఖుస్థానలకే పరిమితమయ్యాయి. కాగా కలకొండ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన ఒక ఎకరా ప్రభుత్వ భూమిని ముందుగా సర్వే నెంబర్ 450లో కలకొండ – చంద్రాయన్‌పల్లి మధ్యలో అధికారులు కేటాయించగా ఎందువల్లనో అట్టి భూమిలో కాకుండ సర్వే నెంబర్ 230లో కొందరు రైతులను ఒప్పించి సబ్‌స్టేషన్ నిర్మాణానికి 2023 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర మంత్రి పటోల్ల సబితా ఇంద్రారెడ్డి, అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌లు శంఖుస్థాపనలు చేశారు. ఈ నేపథ్యంలో విద్యుత్‌శాఖ కన్‌స్ట్రక్షన్ ఏ.డి రాంసింగ్, ఏఇ భావన, కాంట్రాక్టర్, విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి గురువారం గత ప్రభుత్వహాయంలో శంఖుస్థాపన చేసిన భూమిని పరిశీలించగా అందులో ప్రస్తుతం శంఖుస్థాపన సమయంలో ఏర్పాటుచేసిన శిలాఫలకం మొదలు ఎలాంటి ఆనవాళ్ళు లేకపోగా పంటలు సాగై ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో చేసేది లేక సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన నిర్ధిష్ట ప్రభుత్వభూమిని కేటాయించి హద్దులు చూపాలని మాడ్గుల తహసీల్దార్‌ను కోరినట్లు విద్యుత్‌శాఖ కన్‌స్ట్రక్షన్ ఏ.డి రాంసింగ్, ఏఇ భావన తెలిపారు. ఇదిలా ఉండగా ప్రజా అవసరాల నిమిత్తం విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిని ఇచ్చే రైతు కుటుంబాల్లో ఇద్దరికి దళితబంధు మంజూరుచేస్తామని అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ , బిఆర్ఎస్ నేతలు హామి ఇవ్వడంతోనే వారు భూమిలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అంగీకరించినట్లు తెలిసింది. తీరా దళితబంధు రెండో విడత అమలయ్యే సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో అట్టి పథకం రద్దు కావడంతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూమిని ఇవ్వడానికి సదరు రైతులు ససేమిరా అంటున్నట్లు తెలిసింది. కాగా స్థానికంగా సబ్‌స్టేషన్ లేక మాడ్గుల ఉప కేంద్రం నుండి కలకొండ, సంద్రాల్లగడ్డతాండ గ్రామపంచాయతిల వినియోగదారులు, రైతులు ఇబ్బందులు పడుతుండగా పోలెపల్లి జంక్షన్ నుండి చంద్రాయన్‌పల్లి, విఠాయిపల్లి, రెడ్డిపురం తదితర గ్రామాల వినియోగదారులు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఉమ్మడి కలకొండ శివారులో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన ఒక ఎకరా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. కాగా కలకొండ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వభూమి కేటాయింపు గురించి మాడ్గుల తహసీల్దార్ వినయ్‌సాగర్‌ను ఫోన్‌ద్వారా మేజర్‌న్యూస్ వివరణ కోరేందుకు యత్నించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

### విద్యుత్ సబ్‌స్టేషన్ లేక లోవోల్టేజి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు



గొర్రె రవీందర్‌రెడ్డి – మాజీ సర్పంచ్, కలకొండ

ఉమ్మడి కలకొండ గ్రామపంచాయతి పరిధిలోని రైతులు, ప్రజలందరి ప్రయోజనార్ధం 33/11 కెవి సబ్‌స్టేషన్ మంజూరై యేండ్లు గడుస్తున్నా నేటికి నిర్మాణానికి నోచుకోవడం లేదు. విద్యుత్‌శాఖ, రెవన్యూశాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి కలకొండకు మంజూరైన విద్యుత్ ఉపకేంద్రాన్ని సత్వరమే పూర్తిచేయాలి. స్థానికంగా సబ్‌స్టేషన్ లేకపోవడంతో గత రెండేళ్ళ క్రిందటి వరకు పోలెపల్లి జంక్షన్ నుండి ఉమ్మడి కలకొండ జి.పికి విద్యుత్ సరఫరా అయ్యేది, పొడవు ఎక్కువై తరుచూ విద్యుత్ కోతలు, లోవోల్టేజి సమస్యలు వినియోగదారులతో పాటు ప్రధానంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్ళి ప్రస్తుతం మాడ్గుల సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అవుతున్నప్పటికి విద్యుత్ సమస్యలు యధావిధిగా వున్నాయి. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఉపకేంద్ర నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వభూమిని కేటాయించాలి.

### గతంలో ఎంపిక చేసిన ప్రభుత్వభూమిలో సబ్‌స్టేషన్‌ను నిర్మించాలి

గొర్రె పవన్‌కుమార్‌రెడ్డి – మాజీ సర్పంచ్, కలకొండ



కలకొండ, చంద్రాయన్‌పల్లి, రెడ్డిపురం, సంద్రాల్ల గడ్డతాండ, గోపృతాండ, శెనిగెలగుట్టతాండ, మర్రిబండ, తొడేలుగుండా తాండాల ప్రజలు, రైతుల ఇబ్బందులను గుర్తించి గత బిఆర్ఎస్ ప్రభుత్వహాయంలో అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆదేశాల మేరకు కలకొండ– చంద్రాయన్‌పల్లి గ్రామాల మధ్య సర్వే నెంబర్ 450లో ఒక ఎకరా ప్రభుత్వభూమిని కేటాయించడం జరిగింది. అట్టి భూమిలో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టకపోవడంతో కలకొండ గ్రామ సర్వే నెంబర్ 230లో ఇద్దరు రైతుల కుటుంబీకులకు రెండో విడతలో దళితబంధు మంజూరుచేయిస్తామని ఒప్పించడంతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి వారు అంగీకరించారు. దీంతో అప్పటి రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ల చేతులమీదుగా సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసినప్పటికి అసెంబ్లీ ఎన్నికల కోడ్ మూలంగా రెండో విడత దళితబంధు రద్దు కావడంతో భూమి ఇవ్వడానికి పట్టాదారు రైతులు తిరస్కరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్వే నెంబర్ 450లోని ప్రభుత్వభూమిలో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టి స్థానికులకు విద్యుత్ సమస్యలు లేకుండ చూడాలి.

## బీరప్ప ఆలయ భూమిని కబ్జా చేసిన కొత్తకుర్మ శివకుమార్ పై చర్యలు తీసుకోవాలి : కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి బాబయ్య





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 20 ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో అధికార పార్టీకి చెందిన ఓ నేత అవినీతి ఆగడాలకు అంతులేకుండా పోయింది.వివరాల్లోకి వెళ్తే... తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఏవీ నగర్ సర్వే నెంబర్ 634 లో గల బీరప్ప ఆలయ భూమి కబ్జాకు గురైంది.తుర్కయంజాల్ మాజీ కౌన్సిలర్ భర్త, పీసీసీ సభ్యుడు కొత్తకుర్మ శివకుమార్ ఆలయ భూమిని కబ్జా చేసి ఆలయ సంఘం సభ్యులపై దుర్భాషలాడిన విషయం వెలుగులోకి వచ్చింది.తుర్కయంజాల్ కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి బాబయ్య మాట్లాడుతూ సర్వే నెంబర్ 634లోని బీరప్ప ఆలయానికి వెళ్లే రోడ్డు 40 ఫీట్ల వెడల్పుతో ఉందని, దాన్ని కొత్తకుర్మ శివకుమార్ ఆక్రమించి 30 ఫీట్లకు కుదిరించారని ఆరోపించారు.ఇదే సర్వే నెంబర్‌లో తమ పూర్వీకులకు చెందిన 16 ఎకరాల 35 గుంటల భూమి ఉందని అన్నారు.అందులో కొంత భూమిని అమ్ముకున్నారని, మిగతా భూమిలో బీరప్ప ఆలయం నిర్మించారన్నారు.ఈ ఆలయానికి వెళ్లే మార్గం 40 ఫీట్ల వెడల్పుతో ఉండేదని పేర్కొన్నారు.ఈ రోడ్డులో 80 గజాల స్థలాన్ని శివకుమార్ ఆక్రమించారని బాబయ్య ఆరోపించారు. ఇదే విషయమై కొత్తకుర్మ శివకుమార్‌తో కురుమ సంఘం నేతలు మాట్లాడేందుకు ప్రయత్నిస్తే దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను రాష్ట్ర స్థాయి నాయకుడినని, ఏం చేసుకుంటారో చేసుకోండని బెదిరిస్తున్నట్లు వారు తెలిపారు.ఆలయ రోడ్డు కబ్జాపై స్థానిక నాయకులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నేతల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి గుండా నర్సింహా , డైరెక్టర్లు బొడ్డు కొమురయ్య, గుండా రాజు, బండారి బాబు, సభ్యులు బొడ్డు మల్లేష్, భిక్షపతి, కొత్తకుర్మ కుమార్, బొడ్డు శ్రీనివాస్, గుండా ధనరాజ్, వస్పరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఉల్లాసంగా కేక్ మిక్సింగ్ వేడుక

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం ఉత్సాహభరితమైన, ఆనందకరమైన కేక్ మిక్సింగ్ వేడుకతో పండుగ సీజన్ ను స్వాగతించింది. క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ నేతృత్వంలో ఆతిథ్య విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమం, క్రిస్మస్ యొక్క వెచ్చదనం, స్ఫూర్తిని జరుపుకోవడానికి వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులందరినీ ఒకచోట చేర్చింది.ప్రపంచ వ్యాప్తంగా గౌరవించబడే సంప్రదాయమైన కేక్ మిక్సింగ్ వేడుక ఆశ, ఆనందం, కొత్త ప్రారంభాలను సూచిస్తుంది. గీతంలో, ఈ వేడుక ఒక పాక శాస్త్ర ఆచారానికి మించి జరిగింది. ఎండిన పండ్లు, గింజలు (నట్స్), సుగంధ ద్రవ్యాలు, వివిధ రసాల ఉల్లాసమైన మిశ్రమంలో పాల్గొనడానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది చేతులు కలిపారు. కృతజ్ఞత, ఐక్యతను ప్రతిబింబించే గొప్ప పండుగ కేక్ లను తయారు చేయడానికి ఈ మిశ్రమాన్ని కొన్ని వారాల పాటు ఊరబెడతారు. 'సమాజం, భావోద్వేగం, భాగస్వామ్యం యొక్క ఆనందాన్ని ఈ వేడుక సూచిస్తుంది' అని అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు. 'కేక్ అనేది ప్రేమతో తయారు చేసిన తినదగిన పదార్థం. ఐక్యత, స్నేహం, పండుగ ఉత్సాహాన్ని ఈ వేడుక ప్రతింబిస్తుంద'ని ఆమె అన్నారు.ఈ కేక్ మిక్సింగ్ వేడుక ద్వారా ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ప్రారంభించినట్టయింది. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, డైరెక్టర్–స్కూల్ ఆఫ్ టెక్నాలజీ %ెం% డీన్–కోర్ ఇంజనీరింగ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఆతిథ్య బృందంతో పాటు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## దస్తూరి రాష్ట్రస్థాయి పోటీల్లో లార్డ్స్ స్కూల్ విజృంభణ
## కాలి గ్రఫీ ప్రతిభతో విద్యార్థుల మెరుపు..

▶▶ ప్రథమ, ద్వితీయ ర్యాంకులుచిన్నారుల్లో ఆంగ్లం పట్ల నైపుణ్యాన్ని పెంపొందించిన లార్డ్స్ సంస్థ

బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 20):బడంగ్ పేట్‌లోని లార్డ్స్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగిన దస్తూరి ఆంగ్ల చేతిరాత పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరచి ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. కాలిగ్రఫీ సంస్థ నిర్వహించిన ఈ పోటీలలో తమ ప్రతిభతో మెరిసిన లార్డ్స్ విద్యార్థులు పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంగ్లం గ్లోబల్ భాష, దాని ప్రాముఖ్యతను గుర్తించి విద్యార్థులకు బలమైన పునాది వేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు శ్రమ, శిక్షణతో అందమైన చేతిరాతను అభివృద్ధి చేసుకున్న చిన్నారులు భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాం, అని అన్నారు.ఈకార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లార్డ్స్ ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇంచార్జి రేఖసాగర్ లు విజేత విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేసి, విజేతలైన విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందించారు.



## ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా యోచన

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం, పార్టీ ఫిరాయింపుల చట్టం కింద ఆయనపై అనర్హత వేటు తప్పదని వస్తున్న ఆందోళనలే రాజీనామా వెనుక కారణాలు: అనర్హత వేటు ఆందోళన: దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తరపున సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేశారు. ఇది పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లంఘించడంగా పరిగణించబడుతోంది. దీర్ఘకాలిక నష్టం నివారణ: అనర్హత వేటు పడితే, ఆయన తిరిగి ఆరేళ్ల వరకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఉండదు. అనర్హత వేటు పడకముందే రాజీనామా చేస్తే ఈ ఆరేళ్ల నిషేధం నుంచి తప్పించుకోవచ్చనే యోచనలో ఆయన ఉన్నట్లు సమాచారం. సుప్రీంకోర్టు హెచ్చరిక: ఇటీవల సుప్రీంకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను గట్టిగా హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ త్వరలోనే దీనిపై నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. దానం నాగేందర్ విషయంలో ఇతర పార్టీ మారిన ఎమ్మెల్యేల మాదిరిగా తప్పించుకునే అవకాశాలు లేవని తెలుస్తోంది. న్యాయ నిపుణుల సలహా: రాజీనామా చేయడం మంచిదనే అంశంపై న్యాయ నిపుణులు దానం నాగేందర్‌కు గట్టిగా సూచించినట్లు తెలిసింది. ముఖ్యంగా, ఈ రెండు రోజుల్లోనే రాజీనామా చేస్తేనే రాజకీయంగా మేలు జరుగుతుందని వారు సలహా ఇచ్చినట్లు సమాచారం.

# హంతకులకు జీవిత ఖైదు తప్పదు

▶▶ ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య ▶▶ ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎస్సీ,ఎస్టీ కమీషన్ బృందం



బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎస్సి ఎస్టి కమీషన్ ఛైర్మెన్ తదితరులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 20): ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళితుడు రాజశేఖర్‌ను హత్య చేసిన హంతకులకు భవిష్యత్తులో జీవితఖైదు తప్పదని రాష్ట్ర ఎస్సిఎస్టీ కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. గురువారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్యతో పాటుగా జిల్లా అడీషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, శంషాబాద్ అడీషనల్ డిసిపి పూర్ణచందర్. షాద్‌నగర్ ఆర్డీవో సరిత , ఏసిపి లక్ష్మినారాయణ తదితర బృందం సభ్యులు రాజశేఖర్ కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ప్రభుత్వం తరపున ఎస్సి ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ రాజశేఖర్ కుటుంబ సభ్యులకు రూ.4.12 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విదంగా నేటి రోజుల్లో కులదురహంకార హత్యలు జరగ డం బాధాకరమన్నారు. ప్రేమించిన పాపానికి అతని అన్నను పాశవికంగా హత్య చేయడం ఘోరమన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే చలించిపోయానన్నారు. సమాజంలో మానవతావాదులు, మేధావులు, విజ్ఞులు, ప్రజాసంఘాలు, మీడియా ప్రతినిధులు ప్రతి ఒక్కరు ఇలాంటి ఘటనను కండించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామానికి వచ్చి మృతుడు రాజశేఖర్ కుటుంబ పరిస్థితి చూస్తే తనకెంతో బాదేస్తుందని, ఇంత దౌర్భాగ్య పరిస్థితుల్లో ఈ కుటుంబం ఉండటం చూస్తే దళితుల పరిస్థితి ఎలా ఉందో అర్ధమవుతుందన్నారు. రాజశేఖర్ కుటుంబానికి న్యాయం జరిగే విదంగా హైదరాబాద్‌లో రూ.50 లక్షల విలువైన డబల్‌బెడ్‌రూం ఇళ్లును అందజేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటుగా ఐదు ఎకరాల భూమి, ఆర్ధికంగా ఉద్యోగ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పరువు హత్యల లాంటి సంఘటనలు కొన్ని జరుగుతున్నాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడుస్తున్నా ఇలాంటి వ్యత్యాసం ఇంకా కనిపించడం శోచనీయమన్నారు. గ్రామంలో పేదరికం అనుభవిస్తున్న రాజశేఖర్ కుటుంబానికి అధికారులు అండగా నిలబడాలన్నారు. రాజధానికి చేరువలో ఉన్న గ్రామంలో పరిస్థితి చూస్తుంటే ఆవేదన కలుగుతుందన్నారు. గ్రామంలో నిందితుల నుండి భవిష్యత్తులో పూర్తి భద్రత కల్పించాలని సూచించారు. సీఎంతో మాట్లాడి నిందితులను కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యతీసుకునేలా ఎస్సీ ఎస్టీ కమీషన్ ముందుకు పోతుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా స్పందించినందుకు కమీషన్ ఛైర్మెన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ...

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. ఈ సందర్భంగా అధికార యంత్రాగానికి తగు ఆదేశాలు జారీచేయడంతో పాటుగా ఎస్సీ ఎస్టీ కమీషన్ గ్రామానికి రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం నాయకులు జాంగారి రవి ఎమ్మెల్యేకు దళితుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు శంకర్, రాంబాబు నాయక్, డిడి రామారావు, తహశీల్దార్ నాగయ్య, సిఐ విజయ్‌కుమార్, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు బాధేపల్లి సిద్దార్థ, ఎర్రోళ్ల జగన్, నాయకులు సింగపాగ అనిల్ కుమార్, జాంగారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం తరపున బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

## బాల్యవివాహాల నిర్మూలన ప్రజలందరి సామాజిక బాధ్యత

▶▶ నందిగామ మండలం మామిడిపల్లి ఉన్నతపాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు బాల్యవివాహాల పట్ల అవగాహన ▶▶ కార్యక్రమానికి హాజరై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన ఐసిడిస్ సూపర్‌వైజర్ లక్ష్మిబాయి



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 20): బాల్య వివాహాల నిర్మూళన ప్రజలందరి సామాజిక బాధ్యత అని ఐసిడిఎస్ షాద్‌నగర్ సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మిబాయి అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు బాల్యవివాహాల పట్ల అవగాహన కలిగి వుండాలని ఆమె సూచించారు. నందిగామ మండలం మామిడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిబాయి ఆధ్వర్యంలో 8,9, 10 తరగతుల విద్యార్థినీ, విద్యార్థుల బాల్యవివాహాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతికి 18యేండ్లు, యువకుడికి 21 యేండ్లు నిండిన తరువాతనే వివాహాలు జరుపాలని, ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి తమ గ్రామస్తులు, తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. విద్యార్థినీలు, కిషోరబాలికలు తమ ఆరోగ్య పరిరక్షణ పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. సమతుల ఆహారంతో పాటు ఆకుకూరలు, పండ్లు వంటి పౌష్టికాహాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి బాల్యవివాహాల నిర్మూళన అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లతో కలిసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి మమత, అంగన్‌వాడీ టీచర్లు రుక్మిణి, సరోజ, అమృత, పద్మావతి, వినోద, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# ముగిసిన బుగ్గజాతర

## చివరి రోజు భారీగా తరలివచ్చిన భక్తజనం



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 20) : కార్తీకపౌర్ణమి నుంచి ప్రారంభమైన బుగ్గ జాతర గురువారం అమావాస్యతో ముగిసింది. 15 రోజుల పాటు జరిగిన జాతరలో వివిధ జిల్లాల నుంచి భక్తులు లక్షలలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. గురువారం అమావాస్య కావడంతో భక్తులు ఉదయం నుంచే భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలలో భక్తుల కోలాహలం కనపడింది. 15 రోజుల పాటు జరిగిన బుగ్గజాతరలో 4 లక్షలమంది భక్తులు దర్శించుకున్నట్లు అంచనా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ వారు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలను, ప్లాస్టిక్‌ను తొలగించి శుభ్రం చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా సీఐ మధు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. మొత్తానికి 15 రోజుల పాటు వివిధ శాఖల అధికారులు సమ న్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరను విజయవంతం చేశారు.



